షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152
1 YEAR HAPPY WORK ANNIVERSARY...

సంపుటి : 2 సంచిక : 41 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 3 జనవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 41 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Friday 3 january 2025 PAGES : 8 PRICE : 5/-



## నేను ఆ విషయంలో చాలా బాధ పడుతున్నా..

- ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు
- పుస్తకాలు మన మైండ్‌కు శిక్షణ ఇస్తాయి
- అందుకే స్టేడియంలో శారీరక ధారుఢ్య తరహాలో.. మెదడు ధారుఢ్యం కోసం స్టేడియం ఇవ్వాలని చెప్పా
- తనకు నిలబడే ధైర్యాన్ని పుస్తకాలు ఇచ్చాయి
- తన జీవితంలో పుస్తక పఠనం లేకుంటే తాను ఏమయ్యేవాడినో అనిపిస్తుందన్నారు.
- "ఒక్కో పుస్తకం ఒక్కో భావన కలిగించింది
- మన తెలుగు భాష ఎన్నో ప్రేరణలు కలిగిస్తుంది.

**విజయవాడ**

శ్రీశ్రీ మహా ప్రస్థానం, విశ్వానాథ సత్యనారాయణ, ఇతర కవులు ఎన్నో వేదనలతో రచనలు చేశారని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఇందిరాగాంధీ స్టేడియంలో 35వ పుస్తక మహోత్సవం జరిగింది. గురువారం పుస్తక మహోత్సవాన్ని పవన్ కల్యాణ్ - మిగతా3లో

## రాష్ట్రంలో పెట్టుబడులకు
# గ్రీన్ సిగ్నల్

- 'పీఎం కిసాన్' కేంద్రం ఇచ్చినప్పుడే రైతులకు 'అన్నదాత సుఖీభవ'
- వచ్చేవిద్యా సంవత్సరం నుంచి తల్లికి వందనం అమలు
- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలుంటే విద్యార్థులకు సర్టిఫికెట్లు ఆపడం కుదరదు
- లేఅవుట్ల అనుమతుల అధికారం మున్సిపాలిటీలకు బదలాయింపు చట్టానికి ఆమోదం
- పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీలో కొత్తగా 19 పోస్టులలు



**అమరావతి**

ఏపీ కేబినెట్ సమావేశం కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర వేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం మంత్రివర్గ సమావేశం రాష్ట్ర సచివాలయంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా14 అంశాలపై చర్చ జరుగగా అన్నింటికీ ఆమోదం వ్యక్తం చేసింది. ముఖ్యంగా రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహకాల బోర్డు తెలిపిన రూ. 1,82,162 కోట్ల పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పెట్టుబడుల వల్ల 2,63,411 మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశముందని వెల్లడించింది . అమరావతిలో రూ. 2,733 కోట్ల పనులకు, రామాయపట్నంలో బీపీసీఎల్ రిఫైనరీ నిర్మాణానికి, కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ప్లాంట్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. నంద్యాల, కడప, కర్నూల్ జిల్లాలో పవన, సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు.. రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేసే 500 పీబీజీ ప్లాంట్లకు మంత్రివర్గం - మిగతా3లో




## బెంగాల్‌లో చొరబాట్లకు కేంద్రం పాత్ర..

- బంగ్లాదేశీయులను బీఎస్ఎఫ్ అనుమతిస్తోంది
- పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ
- కేంద్ర ప్రభుత్వానిది 'నీచమైన బ్లూప్రింట్'
- బంగ్లాదేశ్ నుంచి చొరబాట్లు బెంగాల్‌లో శాంతికి విఘాతం కలిగిస్తోంది
- మహిళలను చిత్రహింసలకు గురిచేస్తోంది.

## ఈ నెల 8న విశాఖకు
# రానున్న మోదీ



- నేరుగా ఏయూ ఇంజినీరింగ్ కాలేజీకి..
- అక్కడి నుంచే పలు ప్రాజెక్టులకు వర్చువల్ గా శంకుస్థాపన
- హాజరుకానున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్





# ఒక్కొక్కటీ ప్రారంభిద్దాం

- ఏపీలో పథకాలపై సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం
- వీలైనంత తర్వగా పథకాలను అమలు చేసేలా ప్రణాళికలు
- ఆర్థిక వెసులుబాటు బట్టి ఒక్కో ఎన్నిక హామీ అమలు
- ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నా ఫించన్ పెంపు, అన్న కాంటీన్లు పునరుద్ధరణ, దీపం పథకం అమలు, మెగా డీఎస్సీ ప్రకటన చేశాం
- "మనం ఇచ్చే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాల్సిందే"

**అమరావతి**

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ అమలుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతగానో కృషిచేస్తున్నారు. వీలైనంత తర్వగా పథకాలను అమలు చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఇచ్చిన హామీల్లో భాగంగా ఇప్పటికే ఫించన్ పెంపు, దీపం పథకాలను, మెగా డీఎస్సీ ప్రకటన, అన్న కాంటీన్ల పునరుద్ధరణ వంటి వాటిని అమలు చేశారు. అలాగే మరికొన్ని హామీలను కూడా అమలు చేసే దిశగా సీఎం ముందుకు వెళ్తున్నారు. తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఏపీ కేబినెట్ సమావేశంలో సూపర్ సిక్స్ పథకాలపై చర్చ జరిగింది. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసేందుకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. అలాగే పలు కీలక పథకాలకు కూడా కేబినేట్ - మిగతా3లో



## మహా కుంభమేళాలో భక్తులే లక్ష్యంగా బెదిరింపులు

- అప్రమత్తమైన యూపీ పోలీసులు
- కుంభమేళాకు తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లు
- ఈ కుంభమేళాకు బాంబు బెదిరింపులు రావడం ప్రస్తుతం కలకలం రేపుతోంది
- మతపరమైన ఈ కార్యక్రమానికి హాజరయ్యే కనీసం 1,000 మందిని లక్ష్యంగా చేసుకొని బెదిరింపులు

## టీడీపీ సభ్యత్వ నమోదులో
# రికార్డ్




- కార్యకర్తల ఇన్సూరెన్స్ కోసం ఒప్పందం
- కోటిమంది టీడీపీ కార్యకర్తల బీమాకు అవగాహన ఒప్పందం
- యునైటెడ్ ఇండియాతో పార్టీ తరపున నారా లోకేశ్ సమక్షంలో ఎంవోయూ
- కార్యకర్తల సంక్షేమానికి ఇప్పటి వరకూ 138 కోట్లు ఖర్చు చేశారు.

**అమరావతి**

మరికొద్దిరోజుల్లో సభ్యత్వ నమోదు చారిత్రాత్మక మైలురాయిని చేరుకోబోతున్న నేపథ్యంలో కోటిమంది కార్యకర్తలకు ప్రమాద బీమా కల్పించేలా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఇన్సూరెన్స్ కంపెనీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఉండవల్లి నివాసంలో జరిగిన కార్యక్రమంలో ఈ మేరకు మంత్రి లోకేశ్, యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్, ప్రాగ్మాటిక్ ఇన్సూరెన్స్ బ్రోకింగ్ ప్రతినిధులు ఎంఓయుపై సంతకాలు చేశారు. - మిగతా3లో



## ఏపీలో ఉన్న పరిశ్రమలు
# తరలిపోయాయి

- ఆ రైల్వేలైన్‌పై కేంద్రమంత్రి కీలక ప్రకటన
- కేంద్ర పరిశ్రమల సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ
- పరిశ్రమల ఏర్పాటుతో రాష్ట్రంలో మంచి పరిస్థితులు వచ్చాయి
- వైసీపీ హయాంలో రాష్ట్రంలో ఒక్క పరిశ్రమ కూడా నోచుకోలేదు

**పశ్చిమగోదావరి**

ఏపీలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పలు పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నాయని కేంద్ర పరిశ్రమల సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ వ్యాఖ్యానించారు. పరిశ్రమల ఏర్పాటుతో రాష్ట్రంలో మంచి పరిస్థితులు వచ్చాయని తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లాలో గురువారం - మిగతా3లో

# రాష్ట్రంలో పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్

-మొదటిపేజీ తరువాయి

ఓకే చెప్పింది. అనకాపల్లి జిల్లా రాంబిల్లిలోని 106 ఎకరాల్లో పెట్టుబడులకు ఆమోదం తెలిపింది. సీఆర్‌డీఏ 44వ సమావేశంలో తీసుకున్న రెండు పనులకు మంత్రివర్గం ఆమోదించింది. మున్సిపల్ చట్టసవరణ ఆర్డినెన్స్‌కు, భవన నిర్మాణాలు, లేఔట్ల అనుమతుల జారీ అధికారాన్ని మున్సిపాలిటీలకు బదలాయించేలా చట్టసవరణకు అనుమతి ఇచ్చింది. అమరావతిలో 2 వేల 733 కోట్ల పనులకు సచివాలయంలో జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఆమోదం తెలిపారు. సీఆర్‌డీఏ 44వ సమావేశంలో తీసుకున్న రెండు పనులకు మంత్రివర్గం ఆమోదించింది. మున్సిపల్ చట్టసవరణ ఆర్డినెన్స్‌కు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. భవన నిర్మాణాలు, లేఔట్ల అనుమతుల జారీ అధికారంపై నిర్ణయం తీసుకుంది. అనుమతుల జారీ అధికారం మున్సిపాలిటీలకు బదలాయించేలా చట్టసవరణ చేసింది.



### పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీలో కొత్తగా 19 పోస్టుల ఏర్పాటు

పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీలో కొత్తగా 19 పోస్టుల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. తిరుపతిలో ఉన్న 50 పడకల ఈఎస్ఐ ఆస్పత్రిని వంద పడకలు, గుంటూరు జిల్లా పత్తిపాడు మండలంలో వంద పడకల ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణానికి ఏపీ కేబినెట్ సమ్మతించింది. పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీలో కొత్తగా 19 పోస్టుల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. తిరుపతిలో ఈఎస్ఐ ఆస్పత్రిని 100 పడకలకు పెంచడంపై మంత్రివర్గం ఆమోదం తెలిపింది. గుంటూరు జిల్లా పత్తిపాడు మండలంలో 100 పడకల ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణానికి ఆమోదించింది. ఎస్ఐపీబీలో తీసుకున్న నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఎస్ఐపీబీ ఆమోదించిన 1,82,162 కోట్ల పెట్టుబడులకు అమోదించింది. పెట్టుబడుల వల్ల 2,63,411 మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. అనకాపల్లి జిల్లా రాంబిల్లిలోని 106 ఎకరాల్లో పెట్టుబడులకు ఆమోదం తెలిపింది. బాలాజీ యాక్షన్ బిల్డ్‌వెల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.1,174 కోట్ల పెట్టుబడులకు ఆమోదించింది. రాష్ట్రంలో కొత్తగా 5 సంస్థలు క్లీన్ ఎనర్జీలో 83 వేల కోట్ల పెట్టుబడులకు మంత్రివర్గం అమోదం తెలిపింది.

కేబినెట్ సమావేశం అనంతరం మీడియాతో మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడారు. గతంలో ఆగిపోయిన పనులను పునరుద్ధరించాల్సిన పరిస్థితి ఉందని, హడ్కో తదితర వాటితో కలిసి అభివృద్ధి పనులు చేయాలని నిర్ణయించామని అన్నారు. రూ.2,723 కోట్లతో రెండు ఇంజినీరింగ్ పనులకు ఆమోదం తెలిపినట్లు మంత్రి వెల్లడించారు. ప్రపంచ బ్యాంకు, ఏడీబీ సూచనల మేరకు గత టెండర్లు రద్దు చేశామని, కొత్తగా టెండర్లు పిలవాలన్న సూచనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు.

గత ప్రభుత్వ హయాంలో పెట్టుబడులకు ముందుకు రాని పరిస్థితి ఉండేదని, పెట్టుబడులు పెట్టిన సంస్థలు సగంలో ఆపేసి వెళ్లిపోయానని ఆరోపించారు. గతంలో ఏపీలో పెట్టుబడులకు అంతర్జాతీయ బ్యాంకులు ముందుకు రాలేదని అన్నారు. ప్రస్తుతం కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ప్లాంట్ ఏర్పాటుకు ఆమోదం తెలిపామని, పవన, సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదించిదన్నారు. నంద్యాల, వైఎస్ఆర్ జిల్లాల్లో ప్లాంట్ల ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అదే విధంగా కర్నూలు జిల్లాలో సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.

రాష్ట్రంలో టాటా సంస్థ 400 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంటు ఏర్పాటుకు ఆమోదించిందని అన్నారు. సౌరవిద్యుత్ ప్లాంటు ద్వారా రాష్ట్రానికి రూ.2 వేల కోట్ల పెట్టుబడులు, 1380 మందికి ఉపాధి అవకాశాలు వస్తాయని తెలిపారు. కంప్రెస్డ్ బయోగ్యాస్ యూనిట్ల ఏర్పాటుకు రిలయన్స్ ముందుకు వచ్చిందని, రాష్ట్రంలో రూ.65 వేల కోట్ల పెట్టుబడులు పెట్టనుందని పేర్కొన్నారు. రిలయన్స్ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో 2.5 లక్షల మందికి ఉపాధి లభిస్తుందని వెల్లడించారు. చిత్తూరు జిల్లాలో బెటాలియన్ స్థాపనకు హెూంశాఖకు 40 ఎకరాలు ఇవ్వాలని నిర్ణయించామని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. గుంటూరు జిల్లాలో వంద పడకల ఈఎస్ఐ ఆస్పత్రి, క్వార్టర్ల కోసం భూమిని కేటాయిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈఎస్ఐ ఆస్పత్రికి ఆరెకరాలు, వైఎస్ఆర్ జిల్లాలో టీడీపీ ఆఫీస్‌కు రెండెకరాలు లీజు విధానంలో ఇవ్వడానికి నిర్ణయించామని అన్నారు.

# నేను ఆ విషయంలో చాలా బాధ పడుతున్నా..

-మొదటిపేజీ తరువాయి

ప్రారంభించారు. ఆంధ్రజ్యోతి ఢిల్లీ ప్రతినిధి కృష్ణారావు రాసిన పీవీ నరసింహారావు జీవిత చరిత్ర పుస్తకాన్ని పవన్ కల్యాణ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ ప్రసంగించారు. పుస్తక ప్రదర్శనకు మున్సిపల్ స్టేడియం ఇవ్వడం లేదని తనకు చెప్పారన్నారు. వెంటనే మంత్రి నారాయణ, అధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లానని చెప్పారు. పుస్తకాలు మన మైండ్‌కు శిక్షణ ఇస్తాయని.. అందుకే స్టేడియంలో శారీరక ధారుడ్య తరహాలో.. మెదడు ధారుడ్యం కోసం స్టేడియం ఇవ్వాలని చెప్పానని అన్నారు.తనకు నిలబడే ధైర్యాన్ని పుస్తకాలు ఇచ్చాయని ఉద్ఘాటించారు. తనకు ఐదో తరగతి నుంచే పుస్తక పఠనం అలవాటు చేసుకున్నా అని చెప్పారు. మా అమ్మ , నాన్న వల్ల పుస్తక పఠనం అలవాటు అయ్యిందని గుర్తుచేశారు. కోటి రూపాయలు ఇస్తా కానీ, ఒక మంచి పుస్తకం ఇవ్వాలంటే ఎక్కువ సార్లు ఆలోచిస్తానని అన్నారు. తన జీవితంలో పుస్తక పఠనం లేకుంటే తాను ఏమయ్యేవాడినో అనిపిస్తుందన్నారు. తాను కోరుకున్న జీవితం పుస్తకాల్లో కనిపించిందని పవన్ కల్యాణ్ చెప్పారు.

### ఇంటర్‌తో చదువు ఆపేశాను..

"రవీంద్రనాథ్ ఠాగూర్ ఇంట్లో ఉండి చదివినట్లు నేనూ ఇంట్లో పుస్తకాలు చదివాను. నేను స్వతంత్రంగా నేర్చుకోగలను అనే బలం ఇచ్చింది పుస్తకమే. నేను చదువు ఇంటర్‌తో ఆపేశాను... కానీ పుస్తకాలు చదవడం మానలేదు. నా మానసిక శక్తి బలంగా ఉందంటే పుస్తకమే కారణం. మా అన్నయ్య, వదినలు కూడా నన్ను అడిగేవారు.. అమృతం కురిసిన రాత్రి పుస్తకం, నేను తొలిసారిగా కొన్నాను. కొత్త పుస్తకాల సువాసన .. మట్టి వాసన లాగా చాలా బాగుంటుంది. రాజకీయాల్లో ఇంత బలంగా నిలబడ్డానంటే పుస్తక పఠనం కారణం. కథల్లో ఉన్న భావాలు, కష్టం, నష్టంపై బాగా ఆలోచనలు చేసే వాడిని. విశ్వనాథ సత్యనారాయణ రచనలు "ఆహా ఓహో" నన్ను ఆలోచింప చేసింది. గుర్రం జాషువా "ఫిరదౌసి" నన్ను చాలా ఆకట్టుకుంది. ఎడ్వంచర్ అంటే "బంగారం చేయడం ఎలా" అనే పురుషోత్తం పుస్తకం చదివా. గోపీచంద్ రచనలు సమాజంలో మంచి చెడులు తెలుపుతాయి" అని పవన్ కల్యాణ్ తెలిపారు.



### జ్ఞానుల గురించి చెప్పాలి..

"ఒక్కో పుస్తకం ఒక్కో భావన కలిగించింది. మన తెలుగు భాష ఎన్నో ప్రేరణలు కలిగిస్తుంది. నా లాంటివాళ్లు పాపులర్ ఫిగర్. కానీ జ్ఞానం ఉన్న వాళ్లు ఎక్కువుగా మాట్లాడరు. నాలాంటివాళ్లు అలాంటి జ్ఞానుల గురించి చెప్పాలి. పాపులారిటీ ఉన్న వారంతా మేధావులు కాదు..నాతో సహా. ఒకకథ, స్క్రీన్ ప్లే, ఒక స్పీచ్ రాయాలంటే ఎంతో వేదన పడాలి. నేను తెలుగును సరిగ్గా నేర్చుకోనందుకు చాలా బాధ పడుతున్నాను. ఆరోజు మా టీచర్లు చెప్పింది అర్థంచేసుకోలేదు. ఇప్పుడు నేర్చుకోవాలన్నా సాధ్యం కాదు. విద్యార్థులు తెలుగు వ్యాకరణంపై దృష్టి పెట్టాలి. ఇంగ్లీష నేర్చుకోండి, మాతృభాష ద్వారానే పట్టు సాధ్యం. ఇంగ్లీష వల్లే అంతా జరిగిపోదు, ఉద్యోగాలు వచ్చేయవు. మనలో సృజనాత్మకత ఉండాలంటే మాతృభాషపై పట్టు ఉండాలి.నేను రచయిత కాదు.. వారి కష్టాన్ని అర్థం చేసుకున్నా. నాకు రచయితలు, కవులపై చాలా గౌరవం ఉంది. విదేశాల్లో రచయితలు ఇళ్లకు ప్రత్యేక గుర్తింపు ఉంది. మన దగ్గర కూడా అలాంటి కవుల ఇళ్లకు వెళ్లాలి, రచయితలు ఇళ్లను టూరిజంగా అభివృద్ధి చేయాలి. కూటమి ప్రభుత్వం ఈ దిశగా ఆలోచనలు చేసి అమలు చేస్తుంది. ఇలాంటి వేదికలు లేకుంటే సాహితీ వేత్తలను కలిసే అవకాశం ఉండేది కాదు. గ్రంథాలయాలు ఏర్పాటుపై ఉద్యమంగా పోరాటం చేయాలి. పుస్తకం రాయాలి అంటే ఎంత కష్ట పడాలో తెలుసుకోండి. ఇది అర్థం చేసుకుంటే మనకు రచయితలపై గౌరవం పెరుగుతుంది" అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

### పీవీ నరసింహారావు ఒక ధిక్కార స్వరం: ఎ.కృష్ణారావు

మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు ఒక ధిక్కార స్వరమని ఆంధ్రజ్యోతి అసోసియేట్ ఎడిటర్ ఎ.కృష్ణారావు తెలిపారు. తెలుగునాట కొద్ది మందికే అలా ఉంటుందని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడుగా ఉన్న సీఎం, పీఎం ఎంతోకాలం తర్వాత పీవీకి దక్కిందని చెప్పుకొచ్చారు. అలాంటి ధీరత్వం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌లోనే తాను చూశానని చెప్పారు. ఓడినా ...ప్రజలకోసం పవన్‌కల్యాణ్ ముందుకు నడిచారని గుర్తుచేశారు. ఇప్పుడు డిప్యూటీ సీఎంగాను ముందు వరుసలో ఉన్నారని తెలిపారు. ఓడినవారు పవన్‌కల్యాణ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. అలాంటి వారు చరిత్రలో నిలిచిపోతారని కృష్ణారావు తెలిపారు. పవన్‌కల్యాణ్ భవిష్యత్‌లో తప్పకుండా లక్ష్యాలను సాధిస్తారని ఎ.కృష్ణారావు పేర్కొన్నారు.

# బటన్ నొక్కుడెప్పుడు
# వివిధ వర్గాల నుంచి ప్రశ్నలు

**విజయవాడ :** గత ప్రభుత్వంలో అలవాటయిన బటన్ నొక్కే కార్యక్రమం కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత లేదు. 2019 నుంచి 2024 వరకూ అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ బటన్ నొక్కడానికే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చేవారు. కానీ చంద్రబాబు ప్రాధాన్యతలు వేరు. ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందచేయాలనుకుంటున్నారు తప్పించి నేరుగా డబ్బులు వారి ఖాతాల్లో నగదు జమ చేసేందుకు పెద్దగా సుముఖత చూపరు. అందుకే గత ఏడు నెలల నుంచి బటన్ నొక్కడం అనేది లేదు. జనాల ఖాతాల్లో కూడా నగదు కనపడటం లేదు. కేవలం పింఛనుదారులకు మినహా ఇప్పటి వరకూ ఆర్థిక సాయాన్ని కూటమి ప్రభుత్వం అందించింది లేదనే చెప్పాలి. అందుకు రాష్ట్ర ఖజానా కూడా ఒక కారణమని అధికార పార్టీ చెబుతుందిగత ప్రభుత్వంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ దాదాపు నెలలో ఒకటి రెండు సార్లు ఎవరో ఒకరికి బటన్ నొక్కి నగదును నేరుగా వారి ఖాతాల్లో జమ చేసేవారు. వారికి ఆర్థికంగా ఇవి ఉపయోగపడేవి. అమ్మఒడి, వసతి దీవెన, చిరు వ్యాపారులు, చేనేతలు, మత్స్యకారులు ఇలా అన్ని సామాజికవర్గాల వారికి కూడా క్యాలెండర్ ను రూపొందించుకుని మరీ నగదును జమ చేసేవారు. తమకు ఈ డబ్బులు గ్యారంటీగా వస్తాయని భావించేవారు. సంక్రాంతి పండగను హుషారుగా ఆనందంగా జరుపుకునే వారు. కానీ గడిచిన ఏడు నెలల నుంచి రూపాయి కూడా బ్యాంకు అకౌంట్ లో పడకపోవడంతో ఒకింత అసంతృప్తితో ఉన్నారన్నది వాస్తవం. బ్యాంకు ఖాతాల్లో నగదు లేక ఇప్పుడు ఇబ్బంది పడుతున్నారు... గత ప్రభుత్వం అప్పులు చేసి వెళ్లిందని, ఖజానా ఖాళీ చేసి వెళ్లిందని అధికార పార్టీ నేతలు చెబుతున్నప్పటికీ దానిని ప్రజలు నమ్మే పరిస్థితి కనిపించడం లేదు. ఎందుకంటే తమకు అవన్నీ అనవసరం. తమకు అవసరమైనది నగదు. అది అందనప్పుడు అభివృద్ధి, సంక్షేమం అంటూ ప్రకటనలు తమకు కూడు బెడతాయా? ని ప్రశ్నిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతలు వేరుగా ఉండటంతోనే ప్రజలకు తొలి రెండు నెలల్లోనే అర్థమయింది. చంద్రబాబు అమరావతి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి ప్రయారిటీ ఇస్తారు. ఆ రెండు దీర్ఘకాలంలో సంపదను సృష్టిస్తాయని ఆయన బలంగా నమ్ముతున్నారు. అప్పుడు ఆర్థికంగా పేదలు బలపడతారని భావిస్తున్నారు. కానీ జనం మాత్రం అలా అనుకోవడం లేదు. తమకు ఎలాంటి నగదు ఇవ్వకపోవడమేంటని కొందరు ఎమ్మెల్యేలను, ప్రజాప్రతినిధులను నిలదీసే పరిస్థితికి గ్రామాల్లో వచ్చిందని అంటున్నారు. ఉత్తరాంధ్రకు చెందిన ఒక ఎమ్మెల్యే అయితే గ్రామస్తులకు నచ్చచెప్పలేక వెనుదిరిగారు. ప్రభుత్వం పాలసీ ప్రకారం వెళుతుంది. రహదారులు బాగాలేకున్నా, రాష్ట్రానికి రాజధానికి లేకున్నా వారికి ఫరక్ పడదు. తమకు అలవాటుగా మారిన నగదు బ్యాంకు ఖాతాల్లో కనిపించకపోయే సరికి ఆ ఫ్రస్టేషన్ ను ప్రజా ప్రతినిధులపై చూపిస్తున్నారంటున్నారు. అయితే ఏడు నెలలే అయినందున ప్రభుత్వం తన ప్రాధాన్యతలను అమలు చేస్తుందని, గతంలో జగన్ కూడా అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలల తర్వాతనే పథకాలు అమలు చేశారని, తాము కూడా అంతేనని అధికార పార్టీ నేతలు చెబుతున్నారు.

## టీడీపీ సభ్యత్వ నమోదులో రికార్డ్

-మొదటిపేజీ తరువాయి

5 లక్షల రూపాయల ప్రమాద భీమా: కోటిమంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కోసం ఒకేసారి ఇన్స్యూరెన్స్ సౌకర్యం కల్పించడం రాజకీయ పార్టీల చరిత్రలో ఇదే ప్రథమం. అగ్రిమెంట్ ప్రకారం 2025 జనవరి 1వ తేదీ నుంచి 2025 డిసెంబర్ 31వ తేదీ వరకు కోటిమంది కార్యకర్తల బీమా కోసం తొలివిడతలో 42 కోట్ల రూపాయలు పార్టీ చెల్లించింది. వచ్చే సంవత్సరం సైతం దాదాపు ఇదే మొత్తంలో ప్రీమియం సొమ్మును పార్టీనే చెల్లిస్తుంది. ఈ ఒప్పందం ప్రకారం కార్యకర్తలకు రూ.5 లక్షల ప్రమాద బీమా లభిస్తుంది. టీడీపీ కార్యకర్తల సంక్షేమనిధి సారథిగా యువనేత నారా లోకేశ్ బాధ్యతలు చేపట్టాక కేడర్ సంక్షేమమే లక్ష్యంగా విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. కార్యకర్తల సంక్షేమానికి ఇప్పటి వరకూ 138 కోట్లు ఖర్చు చేశారు. గత అరాచక ప్రభుత్వంలో పలు కేసులలో ఇరుక్కున్న తెలుగుదేశం పార్టీ కేడర్ కోసం న్యాయవిభాగాన్ని ఏర్పాటు చేశారు. వివిధ ప్రమాదాల్లో దెబ్బతిన్న టీడీపీ కార్యకర్తలను ఆదుకునేందుకు కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేశారు. మృతి చెందిన కార్యకర్తల పిల్లల కోసం హైదరాబాద్?తో పాటు కృష్ణా జిల్లా చల్లపల్లిలో ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేసి ఉచితంగా విద్యనందిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ కేడర్?ను కుటుంబసభ్యుల మాదిరిగా కంటికి రెప్పలా కాపాడుకునేందుకు నారా లోకేశ్ చేస్తున్న కృషిపై కార్యకర్తల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.

దీనిపై నారా లోకేశ్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. కోటిమంది కార్యకర్తలకు ప్రమాద బీమా కల్పించేందుకు ఇన్స్యూరెన్స్ కంపెనీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నామని తెలిపారు. కోటిమంది కార్యకర్తలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించడం రాజకీయ పార్టీల చరిత్రలో ఇదే ఫస్ట్? అని అన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం తాను విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నానని పేర్కొన్నారు.

## ఒక్కొక్కటీ ప్రారంభిద్దాం...

-మొదటిపేజీ తరువాయి

ఆమోదం తెలిపింది. వచ్చే విద్యాసంవత్సరంలోపు తల్లికి వందనం అమలు చేయాలని ఆర్థిక శాఖకు ఆదేశాలు జారీ చేసింది. పీఎం కిసాన్‌కు కేంద్రం డబ్బులు విడుదల చేసినప్పుడు రాష్ట్రంలో రైతులకు అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేయాలని ఆదేశాలు ఇచ్చింది. రైతులకు కేంద్రం ఇస్తున్న రూ.10 వేలతో పాటు ఏపీ ప్రభుత్వం మరో రూ.10 వేలు ఇవ్వాలని నిర్ణయించారు. పాఠశాలల పునప్రారంభంలోపు మెగా డీఎస్సీ అమలు చేయాలని స్పష్టం చేశారు. విద్యాసంస్థల యాజమాన్యాలతో మాట్లాడి కొత్త విద్యాసంవత్సరం ఫీజ్ రీఎంబర్స్‌మెంట్ చెల్లింపులు చేయాలని కేబినెట్‌లో నిర్ణయించారు.

### ఒక్కొక్కటీ ప్రారంభిద్దాం...

మంత్రివర్గ సమావేశం అనంతరం మంత్రులతో సీఎం చంద్రబాబు ముఖ్య అంశాలపై చర్చించారు. ముఖ్యంగా గత ప్రభుత్వ హయాంలో జగన్ 21వేల కోట్ల రూపాయల ఉద్యోగుల సేవింగ్ నిధులు మళ్లించాడని.. ఉద్యోగులకు ఎలా న్యాయం చేయాలనే దానిపై చర్చ జరిపారు. జగన్ ఉద్యోగులకు చేసిన నష్టం భర్తీకి ప్రత్యామ్నాయం చూసి వారికి న్యాయం చేయాలని సీఎం సూచించారు. ఆర్థిక వెసులుబాటు బట్టి ఒక్కో ఎన్నిక హామీ అమలు చేసుకెల్దామన్నారు సీఎం. ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నా ఫించన్ పెంపు, అన్న కాంటీన్లు పునరుద్ధరణ, దీపం పథకం అమలు, మెగా డీఎస్సీ ప్రకటన చేశామని తెలిపారు. కొత్త ఏడాది ఆర్థిక వెసులుబాటు బట్టి తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు, ఆడబిడ్డ నిధి పథకాలు ఒక్కొక్కటీ ప్రారంభిద్దామని మంత్రులతో చంద్రబాబు అన్నారు. కళాశాలలకు ఫీజ్ రీఎంబర్స్‌మెంట్ నేరుగా ప్రభుత్వం చెల్లిస్తుంది కాబట్టి ఎక్కడా విద్యార్థులు చదువుకు ఇబ్బంది పడకుండా కలెక్టర్లకు బాధ్యత అప్పగించాలని నిర్ణయించారు. ఫీజ్ రీఎంబర్స్‌మెంట్ భారం విద్యార్థులపై లేకుండా కళాశాలలకు దశల వారీ చెల్లింపులు చేస్తూ విద్యాసంస్థలు, తల్లిదండ్రులకు భరోసా ఇవ్వాలని నిర్ణయించారు.

### సర్టిఫికెట్లు ఆపొద్దు...

"మనం ఇచ్చే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాల్సిందే" అని సీఎం అన్నారు. ఆర్టీసీ బస్‌లో ఉచిత ప్రయాణంపై మంత్రుల అభిప్రాయాలను ముఖ్యమంత్రి అడిగిన తెలుసుకున్నారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం ముందు అమలు జరుపాలని ఆయన కోరారు. ఫీజు రీ ఇంబర్సెంట్ కొంత విడుదల చేయాలని.. విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఎవరూ ఆపవద్దని వెంటనే కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వాలని సీఎస్‌కు కేబినెట్ చెప్పింది. ఈ విషయాన్ని కళాశాలల యాజమాన్యాలకు వెంటనే చెప్పాలని చంద్రబాబు ఆదేశించారు. రెవిన్యూ సదస్సులు వలన ఎన్ని దరఖాస్తులు వచ్చాయని.. ఎన్ని పరిష్కారం అయ్యాయని సీఎం ప్రశ్నించగా.. రెవెన్యూ సదస్సుల్లో ఇప్పటివరకు 13వేల కు పైగా దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు. సమస్యల కోసం అర్జీదారులు పదే పదే రాకూడదన్నారు. ఒకే సమస్యపై పదే పదే తిరగకుండా ఎంత త్వరగా పరిష్కారం చూపామన్నదే కీలకం కావాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు వెల్లడించారు.

## ఏపీలో ఉన్న పరిశ్రమలు తరలిపోయాయి

-మొదటిపేజీ తరువాయి

మంత్రి శ్రీనివాస వర్మ పర్యటించారు. జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి శ్రీనివాస వర్మ పాల్గొని మాట్లాడారు. వైసీపీ హయాంలో రాష్ట్రంలో ఒక్క పరిశ్రమ కూడా నోచుకోలేదని ఆరోపించారు. ఏపీలో ఉన్న పరిశ్రమలు తరలిపోయాయని చెప్పారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య మంచి సంబంధాలు కొనసాగుతున్నాయని తెలిపారు. రామాయణపట్నం , అనకాపల్లితో పాటు మరికొన్ని పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందని అన్నారు. నర్సాపురం మచిలీపట్నం కొత్త రైల్వే లైన్‌కు డీపీఆర్ సిద్ధమైందని చెప్పారు. ఈ బడ్జెట్‌లో నిధులు కూడా విడుదల కావచ్చని అన్నారు. నర్సాపురం కోటిపల్లి రైల్వే లైన్ పనులకు కావాల్సిన నిధులు , భూసేకరణ ,కారణంగా పనులు జాప్యం అయ్యాయని తెలిపారు. నరసాపురం పార్లమెంట్ పరిధిలోని ప్రతి నియోజకవర్గంలో త్వరలో కిడ్నీ డయాలసిస్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. వీటి ఏర్పాటుకు రూ.10కోట్లు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిందని మంత్రి శ్రీనివాస వర్మ పేర్కొన్నారు.



## చంద్రబాబు అన్ని వర్గాలకు మోసం
## వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి

**అమరావతి :** ఏపీలో ఏడు నెలల చంద్రబాబు పాలన ప్రజలను ఏడిపించే పాలనగా కొనసాగిందని వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కల్యాణి ఆరోపించారు. విశాఖలో ఆమె మీడియాతో మాట్లాడుతూ గత ఎన్నికల్లో చంద్రబాబు ప్రజలకిచ్చిన హామీల్లో ఏ ఒక్కటి నెరవేర్చకపోవడంతో 2024 వెన్నుపోటు నామ సంవత్సరంగా మిగులుపోతుందని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని ఎద్దేవా చేశారు. 50 శాతానికి పైగా ఉన్న మహిళలను నట్టేట ముంచారని అన్నారు. దేశంలోనే ముఖ్యమంత్రుల్లో అత్యంత సంపన్నుడి జాబితాలో ప్రథమ స్థానంలో ఉన్న చంద్రబాబు పాలనలో మాత్రం వెనుకంజలో ఉన్నారని విమర్శించారు. కూటమి నాయకుల మోసాలకు రాష్ట్ర ప్రజలు బలయ్యారని వెల్లడించారు. ప్రజలను నమ్మించి మోసం చేశారని ఆరోపించారు. సూపర్ సిక్స్ హామీలు రాష్ట్రంలో ఏ మేరకు అమలవుతున్నాయో చర్చకు తాను సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో గజని పాలన కొనసాగుతుందని, నారావారి నరక పాలన చూస్తున్నారని ఆరోపించారు. తల్లికి వందనం, అమ్మ ఒడి, ఫ్రీ బస్సు, ఫీజు రియింబర్స్‌మెంట్ ఇచ్చారా అని ప్రశ్నించారు.





# కారు దగ్ధం ప్రయాణీకులు సురక్షితం

(షణ్ముఖ వెలుగు జరుగుమల్లి, జనవరి 2)
విలాసవంతమైన ప్రయాణం చేయడం ఎంత సుఖమో అంతే ప్రమాదకరం అని ప్రతి ఒక్కరూ గుర్తించాలి. ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గం జరుగుమల్లి మండలం (తరువాయి 4లో...)

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

### 2024 ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ ద్వారా

# రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు



**దాదాపు 7.5 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం**

**ఏపీ ట్రాన్స్‌కో, ఏపీ జెన్కో డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్**

(షణ్ముఖ వెలుగు, అమరావతి, జనవరి 2)
2024 ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ ద్వారా రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించడం ద్వారా దాదాపు 7.5 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. బుధవారం అమరావతి లోని రాష్ట్ర సచివాలయంలో ఏపీ ట్రాన్స్కో, ఏపీ జెన్కో ఆధ్వర్యంలో రూపొందించిన 2025 డైరీ, క్యాలెండర్లను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, ఏపీ జెన్కో ఎండీ కె వి యన్ చక్రధర్ బాబుతో కలిసి మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విజనరీ లీడర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా అధిక విద్యుత్ ఉత్పత్తి కోసం, వినియోగదారులకు నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందించేందుకు, విద్యుత్ సంస్థల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఏపీ జెన్‌కో, ఏపీ ట్రాన్స్‌కో (తరువాయి 4లో...)

# వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది

**మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి**



(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, జనవరి 2)
వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గార్లదిన్నె గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పొదిలి మాజీ ఏఎంసి ఛైర్మన్ స్వర్గీయ చప్పిడి రామలింగయ్యకి నివాళులర్పించి కొద్ది నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం భవిష్యత్ కార్యాచరణ నాయకులతో చర్చించారు. అనంతరం గార్లదిన్నె గ్రామ రెవెన్యూ సదస్సులో పాల్గొన్నారు. మొదటిగా అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైసిపి నాయకులు అక్రమంగా భూములను ఆన్‌లైన్ నుంచి తొలగించడం, (తరువాయి 4లో...)

### అధికారులతో చేతులు కలిపిన గుత్తేదారులు పల్లె పండుగలో అవినీతి టీడీపీ నాయకుడి ఇంటికి సైతం రోడ్డు ఏర్పాటు



# సీసీ రోడ్లలో నాణ్యత డొల్ల కొరవడిన అధికారుల పర్యవేక్షణ

(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, పెద్దారవీడు, జనవరి 2)
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం గ్రామంలో పల్లెలు అభివృద్ధి పథంలో నడిపించాలని కూటమి ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టింది. దీంతో ప్రతి గ్రామంలో కూటమి ప్రభుత్వ నాయకులు సిసి రోడ్ల నిర్మాణ పనులు చేస్తున్నారు. దీనిలో భాగంగా సీసీ రోడ్ల నిర్మాణ పనులకు నాణ్యతలేని సిమెంటు, నాణ్యతలేని ఇసుక తీసుకొని వచ్చి గ్రామాలలో కాంట్రాక్టర్లు సిసి రోడ్ల నిర్మాణ పనులు చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సీసీ రోడ్లకు నాణ్యమైన ఇసుక, సిమెంటు వినియోగించాల్సిన గుత్తేదారులు నాసిరకమైన ఇసుక, సిమెంటును శుద్ధ కంకరను వినియోగించినట్లు గ్రామంలో ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో వేసే సిసి రోడ్లు కనీసం నిబంధనలకు అనుగుణంగా క్వాలిటీ కంట్రోల్ క్వాలిటీ సర్టిఫికెట్ ఇవ్వకముందే గుత్తేదారులతో చేతులు కలిపి అధికారులు బిల్లులు పెడుతున్న వైనం. దీంతో పాటుగా గ్రామాలలో కనీసం నీటితో సిసి రోడ్డును క్యూరింగ్ చేయకుండానే బిల్లులు చేస్తున్న పరిస్థితి. పెద్దారవీడు మండలం ఎస్ కొత్తపల్లి గ్రామంలో సిసి రోడ్డు ఉండగానే బిల్లుల కోసం సీసీ రోడ్డు పైన మరో సిసి రోడ్డు నిర్మించినట్లు గ్రామంలో ప్రజలు ఆరోపిస్తున్నారు. కొన్ని గ్రామాలలో గుండ్లకమ్మ ఇసుక తీసుకువచ్చి సిసి రోడ్లు నిర్మించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పెద్దారవీడు ఎస్సీ కాలనీలో అనధికారికంగా లేఅవుట్‌లలో సిసి రోడ్లు నిర్మించినట్లు పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. గ్రామాలలో పల్లె పండుగ పేరుతో అవినీతి నాణ్యత డొల్ల బయటపడుతుంది. దాదాపుగా పెద్దారవీడు మండలంలోని మూడు కోట్ల రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు అధికారులు వెల్లడించినప్పటికీ అవి పర్యేక్షించడంలో అధికారుల ఊసే కరువైంది. పెద్దారవీడు మండలంలోని మూడు కోట్ల కోట్ల రూపాయలతో సిసి రోడ్డు నిర్మిస్తున్నారు. సిసి రోడ్లు నిర్మించినప్పటికీ అవి ఎటువంటి క్యూరింగ్ లేకుండానే అధికారులు బిల్లులు చేస్తున్న వైనంగా మారింది. అధికారులు కాసుల కోసం కక్కుర్తి పడి ఇష్టారీతిలో గుత్తేదారులకు బిల్లులు చేస్తున్నారనే చర్చ జోరుగా వినిపిస్తోంది. ఏదేమైనప్పటికీ ఉన్నతాధికారులు పట్టించుకుని సిసి రోడ్ల నిర్మాణ పనులపై పర్యవేక్షించి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. **అధికారుల నిర్లక్ష్యంతో ఎక్కడపడితే అక్కడ సిసి రోడ్లు** గ్రామాలలో వేస్తున్న సిసి రోడ్ల పనులలో అధికారులు ఇచ్చిన చోట సీసీ రోడ్ల నిర్మాణం చేయకుండా అధికారం ఉందనే ధైర్యంతో పలువురు టిడిపి నాయకులు ఇష్టం వచ్చినట్టు ఇష్టారీతిన వారికి నచ్చిన చోట వేస్తున్నారు. ఓ టీడీపీ నాయకుడు ఏకంగా తన ఇంటి ఎదురుగా ఎలాంటి



**జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్**

**ఎస్పీకి డ్రోన్ అందజేసిన ఎన్ఆర్ఐ కాసు వెంకటేశ్వరరెడ్డి**

**కాసు వెంకటేశ్వరరెడ్డిని ప్రత్యేకంగా అభినందించిన ఎస్పీ ఏ ఆర్ దామోదర్**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 2)
పొదిలి సర్కిల్ పరిధిలో లా అండ్ ఆర్డర్ కాపాడటం, నేరాలు, ట్రాఫిక్ నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల పై నిఘా, విపత్తు నిర్వహణ, ఇతర పోలీసింగ్ అవసరాలకు కొనకనమిట్ల మండలం, బచ్చలకూరపాడు గ్రామానికి చెందిన కాసు వెంకటేశ్వర రెడ్డి (ఎన్ఆర్ఐ) గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్‌కు అత్యాధునిక సాంకేతికతతో కూడిన డీజేఐ ఏఐఆర్3ఎస్ డ్రోన్‌ను అందజేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని స్మార్ట్ పోలీసింగ్ విధానంతో ముందుకు సాగుతున్న ప్రకాశం జిల్లా పోలీస్ శాఖకు సామాజిక బాధ్యత, సేవా స్ఫూర్తితో ఒక ఎన్ఆర్ఐ వ్యక్తి తన స్వదేశానికి సేవ చేసే ఉద్దేశంతో పోలీస్ శాఖకు ఒక డ్రోన్‌ను స్పాన్సర్ చేయడం అభినందనీయమని జిల్లా ఎస్పీ పోలీస్ శాఖ తరుపున వారికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ మాట్లాడుతూ ఈ డ్రోన్స్ ద్వారా లా అండ్ ఆర్డర్, నేర నియంత్రణ, రద్దీగా ఉండే జంక్షన్లు పర్యవేక్షించడం ద్వారా ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడకుండా ట్రాఫిక్ నిర్వహణకు, దొంగల్ని గుర్తించడం, పారిపోతున్న వారిని ఛేజ్ చేయడం, పలు బందోబస్తులు, బహిరంగ సభలు, జాతరలు, ఊరేగింపు సమయంలో జన సమూహాన్ని పర్యవేక్షించడం ద్వారా క్రౌడ్ మేనేజ్మెంట్ ద్వారా అవాంఛనీయ సంఘటనలు నిలువరించుట,అమ్మాయిలను ఈవ్ టీజ్ చేయడం, (తరువాయి 4లో...)

# అసాంఘిక కార్యకలాపాల కట్టడి, నేరాల నియంత్రణకు డ్రోన్లతో నిఘా









# అసాంఘిక కార్యకలాపాల కట్టడి, నేరాల నియంత్రణకు డ్రోన్లతో నిఘా

ఒంటరిగా వెళ్లే మహిళలు కావచ్చు లేదా వ్యక్తులునైనా బెదిరించడం, చైన్, స్నాచింగ్, చోరీలు వంటి నేరాలకు పాల్పడే వారికి డ్రోన్లతో చెక్ పెట్టవచ్చన్నారు. హైవేలపై బైక్ రేసులు అరికట్టుట, డ్రగ్స్ విక్రయం, సేవించడం, మారుమూల ప్రాంతాల్లో నాటుసారా తయారీ, పేకాట స్థావరాలు, శివార్లలో ఓపెన్ డ్రింకింగ్ చేసి న్యూసెన్స్ క్రియేట్ చేయడం వంటి చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచి వాటిని నియంత్రించడంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. డ్రోన్లతో కవర్ చేసిన విజువల్స్ సేవ్ చేస్తాయని తెలిపారు. కొన్ని సందర్భాలలో పోలీసులు భౌతికంగా వెళ్లలేని ప్రదేశాలకు డ్రోన్లను పంపి అక్కడి పరిస్థితులను సమీక్షించుకునే వీలుంటుందన్నారు. ప్రస్తుతం 12 డ్రోన్లు ఎగురవేస్తున్నామని, త్వరలోనే జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో డ్రోన్లు ఎగురవేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ దాత కాసు వెంకటేశ్వరరెడ్డి, సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ రాజ్‌కుమార్‌లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో దర్శి డిఎస్పీ లక్ష్మీనారాయణ, పొదిలి సిఐ టి వెంకటేశ్వర్లు, కొనకనమిట్ల ఎస్ఐ రాజ్ కుమార్, తర్లుపాడు ఎస్ఐ బ్రహ్మనాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

## 2024 ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ ద్వారా రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు



కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తమ ప్రభుత్వం విద్యుత్ శాఖను సంస్కరించే దిశగా అడుగులు వేసిందని, సంక్షోభం నుంచి సంక్షేమం దిశగా పయనించేందుకు ఎన్నో కార్యక్రమాలకు నాంది పలుకబోతుందని మంత్రి చెప్పారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం ఏపీ ఇంటిగ్రేట్ క్లీన్ ఎనర్జీ పాలసీ-2024 తీసుకుని వచ్చి దీని ద్వారా రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించి దాదాపు 7.5 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు. రాబోయే కాలంలో ఏపీ ట్రాన్స్‌కో రూ.15,729 కోట్ల విలువైన ప్రాజెక్టులను అమలు చేస్తుందని, దీని ద్వారా 71 సబ్ స్టేషన్లు, 16,507 ఎంవీఏ ట్రాన్స్‌ఫర్మేషన్ సామర్థ్యం, 4696 సీకేఎం టాన్స్మిషన్ లైన్స్ ను జోడిస్తుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకంలో పంప్డ్ స్టోరేజి ప్రాజెక్టుల (పి.ఎస్.పి.) రంగంలోకి ఏపీ జెన్కో అడుగుపెట్టిందని, ఈ సందర్భంగా ఉద్యోగులందరికీ హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. ఎగువ సీలేరులో 1350 మెగావాట్ల సామర్థ్యంతో సొంతంగా పి.ఎస్.పి. నిర్మించేందుకు ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పీక్ లోడ్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని దశల వారీగా 5000 మెగావాట్ల సామర్థ్యంతో సంయుక్త భాగస్వామ్యంలో అయిదు పంప్డ్ స్టోరేజి ప్రాజెక్టులు (పి.ఎస్.పి.లు) నిర్మించాలని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఎన్.హెచ్.పి.సితో అవగాహన ఒప్పందం (ఎం.ఓ.యూ.) కుదుర్చుకోవడం ఏపీ విద్యుత్ రంగంలోనే కీలక ముందడుగు అని మంత్రి పేర్కొన్నారు. విద్యుత్ ఉత్పత్తిలో, నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందించేందుకు అంకితభావం, నిబద్ధతను కనబరుస్తూ ఆంధ్రప్రదేశ్ ను విద్యుతాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలని, ఈ క్రతువులో మీ భాగస్వామం కీలకమని తాను నమ్ముతున్నానని, ఏపీజెన్‌కో, ఏపీ ట్రాన్స్‌కో పేరు ప్రతిష్టలు దేశ వ్యాప్తంగా ఇనుమడింప చేసేలా ఏపీ విద్యుత్ ఉత్పత్తి సంస్థలు దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ వ్యక్తి గతంగా, సమిష్టి గా అంకిత భావంతో కృషిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కొత్త ఏడాది సందర్భంగా విద్యుత్ సంస్థలు నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకునేలా సిబ్బంది ముందడుగు వేయాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏపీట్రాన్స్కో డైరెక్టర్ ఏకేవీ భాస్కర్, ఏపీజెన్కో డైరెక్టర్ హైడెల్, ఎఫ్ఏసి ఎం సుజయ్ కుమార్, డైరెక్టర్ థర్మల్, ఎఫ్ఏసి పి అశోక్ కుమార్‌రెడ్డి, డైరెక్టర్ హెచ్ఆర్, ఎఫ్ఏసి పి నవీన్ గౌతమ్, ఏపీట్రాన్స్కో, ఏపీజెన్కో చీఫ్ ఇంజనీర్లు, సీజీఎంలు పాల్గొన్నారు.

## వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది

రెడ్ మార్కులను పెట్టించడం, ఒకరి పొలాలను మరొకరికి ఆన్‌లైన్ చేయడం తదితర తప్పులన్నీ చేసి రెవెన్యూ వ్యవస్థను భ్రష్టు పట్టించారని అన్నారు. ఇప్పుడు ఆ తప్పులను సరి చేయడానికి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని, సాధ్యమైనంత వరకు ప్రతి అర్జీని పరిష్కరిస్తామని అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలను కోరారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు అతలాకుతలం చేసిందని కనీసం ఉద్యోగులకు కూడా జీతాలు ఇచ్చే పరిస్థితి అప్పట్లో లేదని కానీ ఇప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ప్రతి నెల ఒకటో తేదీన ఉద్యోగస్తులకు జీతాలు ఇస్తున్నారని గుర్తు చేశారు. అప్పటి వైసిపి ముఖ్యమంత్రి వెలుగొండ ప్రాజెక్టు పూర్తయిందని కలరింగ్ ఇచ్చి ఉత్తుత్తి శిలాఫలకాలు వేసి ఈ ప్రాంత ప్రజల చెవుల్లో క్యాబేజీ పూలు పెట్టారన్నారు. ఇప్పటి నుండి ప్రతి క్షణం కష్టపడినా ప్రాజెక్టు పూర్తికి రెండేళ్ల సమయం పడుతుందన్నారు. ఏది ఏమైనా రెండేళ్లలో ఈ ప్రాజెక్టును పూర్తి చేసి తీరుతామని అన్నారు. ఇక మార్కాపురం ప్రత్యేక జిల్లా సాధించి మార్కాపురం చుట్టుపక్కల ప్రాంతాల భూముల రేట్లు పెరిగి రైతులు కళ్ళల్లో ఆనందం చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మూరబోయిన బాబురావు యాదవ్, గొట్లగట్టు సర్పంచ్ పెరికె సుఖదేవ్, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కామసాని రామిరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ముువ్వ కాటం రాజు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు వరికూటి రామిరెడ్డి, నాయకులు ఎదుబాటి వెంకట నారాయణ చౌదరి, ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.







## సీసీ రోడ్లలో నాణ్యత డొల్ల కొరవడిన అధికారుల పర్యవేక్షణ



చేసినట్లు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అధికారులు కూడా నాయకులు చెప్పిన చోటే సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేస్తున్నారు. పంచాయతీలో సర్పంచుల తీర్మానాలు లేకుండా పనుల ఆమోదాలు తెలిపి గుత్తేదారులు నచ్చినట్లు రోడ్లు వేస్తున్నట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి. కొన్ని పంచాయతీలలో తక్కువ రేటు సిమెంటు తీసుకువచ్చి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. అధికారులు కమిషన్ల కోసం కక్కుర్తి పడి చెట్ల కిందనే ఎం బుక్ లు తయారుచేసి బిల్లులు పెడుతున్నారని సమాచారం. కేవలం అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో నాయకులు, గుత్తేదారులు వారికి నచ్చిన చోట రోడ్లు వేస్తున్నట్లు తెలుస్తోంది.

**ఫోన్‌లో స్పందించని పంచాయతీ రాజ్ ఏఈ**

సిసి రోడ్ల నిర్మాణం పై పంచాయతీరాజ్ ఏఈని షణ్ముఖ వెలుగు దినపత్రిక ప్రతినిధి పోన్‌లో సంప్రదించగా ఆయన స్పందించలేదు.

## కారు దగ్ధం ప్రయాణీకులు సురక్షితం

వావిలేటి పాడు జరుగుమల్లి మధ్యలో జరిగి కారు దగ్ధం నిదర్శనంగా ఉంది. చింతల పాలెం గ్రామానికి చెందిన టెంట్ వ్యాపారి ఇత్తడి వెంకట్రావు తన కుటుంబ సభ్యులతో కలిసి టంగుటూరు వచ్చి తిరిగి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. మంగళ వారం మధ్యాహ్నం కుటుంబ సభ్యులతో కలిసి తిరిగి చింతల పాలెం వెళు తుండగా వావిలేటి పాడు జరుగుమల్లి గ్రామాల మధ్యలోకి వెళ్తుండగా ప్రమాద వశాత్తూ ఎపి 25 ఎల్ 4545 కారు లో ఏసి లో నుండి ఉన్న ఫలంగా మంటలు చెలరేగాయి. వాహనాన్ని నడుపుతున్న యజమాని చాకచక్యంగా వ్యవహరించడం తో ప్రాణాపాయం నుండి త్రుటిలో తప్పించుకున్నారు. వాహనం పూర్తి గా రోడ్డు పై నే దగ్ధం అయింది.



## ప్రభుత్వం పంట నష్టం సాయం అందించాలి



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 2)

కరేడు గ్రామంలో మూడుసార్లు నార్లు నీటిలో మునిగి సుమారు 400 ఎకరం పొలం పూర్తిగా పంట సర్వనాశనమైందని రైతులు గగ్గోలు పెడుతున్నారు. చెరువు నీరు ఎక్కువై మీరు వదలడంతో రైతుల పంట పొలాలు పూర్తిగా నీటిలో మునిగి పంట మొత్తం పూర్తిగా కోల్పోయారని రైతులు వాపోతున్నారు. లక్షల డబ్బులు ఖర్చు పెట్టి పంట వేసుకుంటే చెరువు నీరు ఎక్కువై పంట పొలాలు మొత్తం చెరువులా తయారయ్యాయని పంట కుళ్ళిపోయి రైతు లక్షల రూపాయల నష్టపోయారని వాపోతున్నారు. వెంటనే ప్రభుత్వం తక్షణ సహాయం అందించాలని రైతులు కోరుకుంటున్నారు.





## శ్రీగిరిలో భక్తి శ్రద్ధలతో శ్రీవారి ఆస్థానం శాస్త్రోక్తంగా శ్రవణా నక్షత్ర పూజలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 2)

శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని గురువారం సాయంత్రం ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీవారి ఆస్థానం కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద పండితులు శ్రీవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. నాద నీరాజనం.. చతుర్వేద పారాయణ.. విష్ణు సహస్ర నామ పారాయణ జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వేంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీ కుమారి తదితరులు పర్యవేక్షించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.





## జిల్లా మహిళా పోలీస్ అసోసియేషన్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎస్పీ ఏ ఆర్ దామోదర్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 2)

నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ప్రకాశం జిల్లా గ్రామ, వార్డు సచివాలయం మహిళా పోలీస్ అసోసియేషన్ ఏపీవీడబ్ల్యూఎస్ ఈఎంపీడబ్ల్యూఏ (169/2024) వారు ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్‌ని గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎస్పీ చేతుల మీదగా నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. మహిళా పోలీస్ వారి విధులు, సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకొని రాగా ఎస్పీ సానుకూలంగా స్పందించి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సైబర్ క్రైమ్, గంజాయి వంటి మాదకద్రవ్యాలు, చిన్నారుల పై జరిగే అకృత్యాలు వంటి ఎన్నో విషయాలు విస్తృతంగా ప్రజల్లో అవగాహన కల్పించడానికి చేపట్టాల్సిన కార్యచరణను దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ ఆత్మూరి కరుణ, జిల్లా జనరల్ సెక్రెటరీ బాపట్ల యామిని, స్టేట్ జాయింట్ సెక్రెటరీ అరుణ ప్రణతి, ఇతర అసోసియేషన్ సభ్యులు జి అనూష, షేక్ షాహినా, కే జ్యోతి, ఎన్ హిమబిందు, తదితరులు పాల్గొన్నారు.







## బొడ్డు సతీష్‌ను పరామర్శించిన షేక్ సైదా



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 2)

ఇటీవల అనారోగ్యానికి గురై ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న కొండపి నియోజకవర్గం టంగుటూరుకు చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి బొడ్డు సతీష్‌ను గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా వారి స్వగృహానికి చేరుకుని వారిని పరామర్శించారు. ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకుని ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ రసూల్, కొండపి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు వేణు రాజు, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు మహేష్, తదితరులు ఉన్నారు.

## భీమవరం పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ




(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 2)

ఉలవపాడు మండల పరిధిలోని భీమవరం పంచాయతీ కార్యాలయంలో గురువారం గ్రామ సర్పంచ్ మేడిద రాజమ్మ అధ్యక్షతలో గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామసభ కి ఎంపీటీసీ దాసరి రమణయ్య, గ్రామ నాయకులు కె వెంకటరామరాజు, గ్రామ సిబ్బంది, విఆర్ఓలు, గ్రామ ప్రజలు, అంగన్వాడీ కార్యకర్తలు , ఆశ కార్యకర్తలు పంచాయతీ కార్యదర్శి ఏ అంజయ్య, హాజరయ్యారు.

## ఎమ్మెల్యే దామచర్ల, ఎంపీ మాగుంటకు శుభాకాంక్షలు తెలిపిన పప్పు శ్రీనివాసరావు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 2)

ఒంగోలులోని ఒంగోలు ఎమ్మెల్యే నివాసంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, మాగుంట నివాసంలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డికి 27వ డివిజన్ యూనిట్ ఇన్‌ఛార్జి పప్పు శ్రీనివాసరావు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట బూత్ ఇంచార్జ్ వాకా వెంకటేశ్వర్లు, నారాయణ, శివ, సాయి, కృష్ణ, రామకృష్ణ పాల్గొని శు భాకాంక్షలు తెలియజేశారు. అలాగే టిడిపి నాయకులకు, కార్యకర్తలకు కూడా శుభాకాంక్షలు తెలియజేశారు.

## డియస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నూతన సంవత్సర శుభాకాంక్షల సమావేశం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 2)

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని డియస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి కళ్యాణి, కళాశాల అధ్యాపక బృంద సభ్యులు కలిసి గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సభ్యులు డాక్టర్ ఎం శ్రీనివాసరెడ్డి (రసాయన శాస్త్రం), పి యామిని అమ్మాజీ (తెలుగు), ఎం శ్రీనివాసులు (లైబ్రేరియన్), కె వెంకటేశ్వర నాయక్ (రాజకీయ శాస్త్రం), సిహెచ్ వెంకటేశ్వర్లు (చరిత్ర), జెఎన్ సురేష్ కుమార్, ఎం హేమలతో కలిసి ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ డివిఆర్ మూర్తిని వారి ఛాంబర్‌లో కలుసుకున్నారు. ప్రిన్స్‌పాల్ డాక్టర్ డి కళ్యాణి ఉపకులపతికి పుష్పగుచ్ఛం అందజేసి, విశ్వవిద్యాలయ అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



## షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ వన్ మాన్ కమిషన్‌కు అర్జీలు ఇవ్వండి

**శనివారం నెల్లూరులో**

**వన్ మాన్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా పర్యటన**

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 2)

షెడ్యూల్ కులాల ఉప వర్గీకరణలో భాగంగా నెల్లూరు పర్యటనకు విచ్చేస్తున్న వన్ మాన్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాకు విజ్ఞప్తులు అందించాలని సోషల్ వెల్ఫేర్ డిడి శోభారాణి ఒక ప్రకటనలో కోరారు. ఈ నెల 4వ తేదీ శనివారం ఉదయం 10.30 గంటలకు నెల్లూరు కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో వన్ మాన్ కమిషన్ చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజాన్ మిశ్రా అధికారులతో సమావేశమవుతారు. అనంతరం విజ్ఞప్తులు స్వీకరిస్తారు. నెల్లూరు జిల్లాలోని ఎస్సీ పౌరులు,సంస్థలు, కుల సంఘాల ప్రతినిధులు, అసోసియేషన్లు మెమొరాండం, విజ్ఞాపనలను అందించాలని ఆమె కోరారు.

## గిరిజనులకు దుప్పట్లు, విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 2)

అల్లీపురం గిరిజన కాలనీలో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మనుమడు సోమిరెడ్డి రణదేవ్ రెడ్డి, మనుమరాలు అమైరా పీకేజీ కాలనీలోని ప్రాథమిక పాఠశాల చిన్నారులకు పుస్తకాలు, పెన్నులు అందజేశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ సోమిరెడ్డికి పెద్దసంఖ్యలో దుప్పట్లు, నోటుపుస్తకాలు తదితర సామగ్రి అందజేసిన అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందించారు. సర్వేపల్లి నియోజకవర్గంలోని గిరిజన కాలనీల్లోనూ పంపిణీకి సన్నాహాలు చేశారు.

## పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 2)

సర్వేపల్లి నియోజకవర్గంలో 11 మందికి మంజూరైన రూ.10.09 లక్షల చెక్కులను ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి బాధితులకు అందజేశారు. ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని చికిత్సలు పొందిన వారితో పాటు ఇతర రాష్ట్రాల్లోని ఆస్పత్రుల్లో వైద్యం పొందిన పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పేదల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఉదారంగా సాయం మంజూరు చేస్తున్న సీఎం నారా చంద్రబాబు నాయుడికి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## పొన్నేబోయిన కుటుంబ సభ్యులను పరామర్శించిన కొండ్రెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 2)

మాజీ ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్ మామ పొన్నేబోయిన సుందర రామయ్య ఇటీవల కాలం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గురువారం పొన్నేబోయిన సుందర రామయ్య కుమారుడు పొన్నేబోయిన ఓం ప్రకాష్ యాదవ్ ను నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి ఆయన నివాసంలో పరామర్శించారు. ఈ సందర్భంగా పొన్నేబోయిన సుందర రామయ్య చిత్రపటానికి విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించి తన ప్రగాఢ సానుభూతిని వారి కుటుంబ సభ్యులకు తెలియజేశారు. పొన్నేబోయిన సుందర రామయ్య కుమారుడు ఓం ప్రకాష్ యాదవ్ ను పరామర్శించిన వారిలో ఏపీ స్టేట్ ఎంఎస్ఎంఈ మాజీ డైరెక్టర్ పాశం శ్రీనివాస్ ఉన్నారు.

## తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వం తీసుకున్న ఏనుగంటి



(షణ్ముఖ వెలుగు, పీసీపల్లి, జనవరి 2)

మండలంలోని గుదేవారిపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఏనుగంటి శ్రీను టిడిపి పార్టీ శాశ్వత సభ్యత్వం స్వీకరించారు. ఈ సందర్భంగా ఏనుగంటి శ్రీను రూ. లక్ష చెల్లించి శాశ్వత సభ్యత్వ రశీదును అందుకుని ఆదర్శంగా నిలిచారు. అనంతరం ఏనుగంటి శ్రీను పనితీరు సేవాభావాన్ని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి అభినందించారు.

# ఖమ్మంపాడు, తంగిరాలపల్లిలో పొలం పిలుస్తుంది

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జనవరి 2)

ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ పెద్దారవీడు మండలంలో మండల వ్యవసాయ అధికారిణి కె బుజ్జి బాయి ఖమ్మంపాడు, తంగిరాల పల్లి రైతు సేవా కేంద్రం, రైతు పొలాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారిణి మిరప, వరి, పొగాకు, పంటను సందర్శించారు. మిరప పంటలో ప్రస్తుతం కాయ తులుచు పురుగు ఎక్కువగా ఆశించి పంట నష్టం కలుగుతుంది అని తెలిపారు. ఈ పురుగు నివారణకు వేసవికాలం లోతు దిక్కులు చేసుకోవాలని, ఈ పురుగు నివారణకు స్పైనో సాడ 0.25 ఎంఎల్‌ను 10-15 రోజులో వ్యవధిలో పిచికారి చేయాలని వివరించారు. అదేవిధంగా ఖమ్మంపాడులో క్రాప్ కటింగ్ ఎక్స్పెరిమెంట్స్‌లో పాల్గొన్నారు. కలిగే లాభాలు గురించి క్లుప్తంగా రైతులకి వివరించారు. అదేవిధంగా అక్కడున్న గ్రామ వ్యవసాయ సహాయలుకులకి ప్రతి ఒక రైతుకి ఈ పంట కచ్చితంగా నమోదు చేయాలని చెప్పారు. ఈ పంట నమోదు చేసుకోవడానికి రైతులు కచ్చితంగా తమ పంట పాస్ బుక్కు, ఆధార్ కార్డు, బ్యాంక్ డాక్యుమెంట్స్, కౌలు రైతులు అయితే కవులు కార్డు, తీసుకొని రావాలని సూచించారు. అదేవిధంగా ప్రతి ఒక్క రైతు ఈ పంటను నమోదు చేసుకోవాలని గ్రామంలో దండోరి వేపించి చెప్పారు. ఈ పంట అనేది ప్రతి ఒక్క రైతు పొలంలోకి వెళ్లి రైతు ఫోటో దిగి ఆన్‌లైన్ చేసుకోవాలని చెప్పారు. ప్రభుత్వం ఇచ్చే ఏ పథకాలకైనా ఈ పంట లో నమోదయి ఉండాలని చెప్పారు. పొగాకు పంటను సందర్శించడం జరిగింది. అదేవిధంగా జాతీయ డిజిటల్ అగ్రికల్చర్ మిషన్- అగ్రి స్టాక్ ప్రాజెక్ట్ పేరిట ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రారంభం ఇచ్చారు ఇది రిజిస్ట్రేషన్ వలన యూనిక్ కోడితో రైతులకు అనేక ప్రయోజనాలు కలుగుతాయి సబ్సిడీలు, రుణాలు, పంటల బీమా వంటి పథకాలను ఈ కోర్టుతో అనుసంధానం చేస్తారు. ఫామర్ రిజిస్ట్రేషన్ యూనిఫైడ్ ల్యాండ్ ఏపీఐ, ఆధార్ బేసిడ్ అతంటికేషన్, పిఎం కిసాన్ వంటి డిజిటల్ అగ్రికల్చర్ అనుసంధానం చేస్తారు. కౌలు రైతులతో పాటు భూమిలేని కూలీలకు సైతం ఆధార్ నంబర్లు ఆధారంగా రిజిస్టర్లో పేర్లు నమోదు చేసుకోవచ్చు. ఈ ఐడి లను ఉపయోగించి కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా బ్యాంకు లింక్‌తో కూడిన ఆర్థిక సేవలు పొందవచ్చు. పంటలనుకు కనీస మద్దతు ధర పొందేందుకు కూడా ఈ ఐడి ఉపయోగిస్తారు. ఈ ఐడి సహాయంతో దేశంలో ఎక్కడ ఉంచేనైనా రైతులు రుణాలు అర్హత, రుణ బకాయిలు, ప్రభుత్వ పథకాలు జమ వంటి వివరాలను క్షణాల్లో తెలుసుకోవచ్చు. ఈ ఫార్మర్ రిజిస్ట్రేషన్ దగ్గరలో ఉన్న రైతు సేవ కేంద్రాల ద్వారా చేస్తారు. రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య జారీ ప్రారంభమవుతుంది. ఈ రిజిస్ట్రేషన్ కోసం రైతు సేవ కేంద్ర సిబ్బంది రిప్లై డేటా ఆధారంగా రైతుల వివరాలను ఫార్మర్ రిజిస్టర్ లో నమోదు చేసి యుసిలు కేటాయిస్తారు. వాటిని తాసిల్దారులు అప్రూవల్ చేస్తారు. రైతులు లేవా నేత్తే అభ్యంతరాలను మండల వ్యవసాయశాఖ అధికారులు పరిష్కరిస్తారు. జిల్లా, మండలాలు, గ్రామాల వారీగా రైతులు రిజిస్ట్రేషన్ ని చేసుకోవచ్చు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నీ కె బుజ్జి బాయి, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.





# పేదల మనిషి కామ్రేడ్ అంజయ్య

**జిల్లాలో సిపిఐ నిర్మాణంలో కీలక పాత్ర**

**దళితుల పక్షాన నిలిచి తాగునీటి ఉద్యమాన్ని నడిపిన మహోన్నత వ్యక్తి**

**కూలి రేట్ల పెంపులో పెత్తందారులపై సమ్మె**

**నేటి తరానికి అంజయ్య జీవితం ఆదర్శనీయం**

**కామ్రేడ్ నల్లూరి అంజయ్య శత జయంతి ఉత్సవాల సన్నాహక సమావేశంలో వక్తలు**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 2)




పుట్టింది ధనిక కుటుంబంలోనైనా పేదల పక్షాన నిలిచి అనేక ఉద్యమాలకు శ్రీకారం చుట్టిన వ్యక్తి కామ్రేడ్ నల్లూరి అంజయ్య అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య పేర్కొన్నారు. ఆదర్శనీయుడు, నిస్వార్థ కమ్యూనిస్టు, సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ నల్లూరి అంజయ్య శత జయంతి ఉత్సవాల నిర్వహణ సన్నాహక సమావేశం ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన గుజ్జుల ఈశ్వరయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థిగా బనారస్ లో కమ్యూనిస్టు భావాలకు ఆకర్షితుడైన అంజయ్య, అక్కడ జరిగిన మత కల్లోల కారణంగా స్వగ్రామమైన కొత్తపల్లి వచ్చారన్నారు. కొత్తపల్లి తో పాటు చుట్టు గ్రామాలలోని యువతను కమ్యూనిస్టు పార్టీకి ఆకర్షితులయ్యాలా పార్టీ నిర్మాణానికి తోడ్పడ్డాడు అన్నారు. రాత్రి పాఠశాలలు నిర్వహించి ప్రజలను చైతన్యవంతం చేశారన్నారు. గ్రామంలోని హరిజనవాడకు మంచినీటి సమస్య వచ్చిన సందర్భంలో దళితులకు అండగా నిలిచి చెరువులోని తాగినీరు తీసుకునేలా దళితుల పక్షాన నిలిచాడు అన్నారు. ఈ సందర్భంలో గ్రామ పెత్తందారులతో పెద్ద యుద్ధమే జరిగిందన్నారు. అంతేకాకుండా వ్యవసాయ కార్మికుల కూలీల పెంపులో ప్రముఖ పాత్ర పోషించారు అన్నారు. జిల్లా పార్టీ కార్యదర్శిగా అనేక సంవత్సరాలు పాటు పనిచేసిన కామ్రేడ్ నల్లూరి అంజయ్య జిల్లాలో పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేశాడు అన్నారు. జిల్లా వ్యాప్తంగా కామ్రేడ్ నల్లూరి అంజయ్య శతజయంతి ఉత్సవాలను జరపటమే కాకుండా, అంజయ్య జీవిత చరిత్రను నేటి యువతకు తెలపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సిపిఐ రాష్ట్ర నాయకులు నల్లూరి వెంకటేశ్వర్లు ( అన్న) మాట్లాడుతూ కామ్రేడ్ నల్లూరి అంజయ్య పార్టీకి చేసిన సేవలను గుర్తుపెట్టుకుని పెద్దకొత్తపల్లి గ్రామ ప్రజలు గ్రామంలో అంజయ్య స్థూపంతో పాటుగా, వేదికను ఏర్పాటు చేశారన్నారు. అంతేకాకుండా హరిజనవాడ ప్రజలు తమ కాలనీకి అంజయ్య నగర్ గా పేరు మార్చుకున్నారు అన్నారు. కామ్రేడ్ అంజయ్య పేరు సిపిఐ జిల్లా చరిత్రలో చెరగని ముద్ర అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ కామ్రేడ్ నల్లూరి అంజయ్య శత జయంతి ఉత్సవాలతో పాటు, సిపిఐ శత జయంతి ఉత్సవాలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు, కార్యవర్గ సభ్యులు కే వీరారెడ్డి, వి హనుమారెడ్డి, ఆర్ రామకృష్ణ, ఎం విజయ, సయ్యద్ మౌలాలి, పి ప్రభాకర్, సంతనూతలపాడు నియోజకవర్గ కార్యదర్శి నల్లూరి మురళి, ఒంగోలు నగర కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, తదితరులు

## అబ్దుల్ అజీజ్ ఆత్మీయ సన్మాన సభను విజయవంతం చేయండి

**బెజవాడ గోపాల్ రెడ్డి విగ్రహం దగ్గర నుంచి ర్యాలీ**

**నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి**

**పెద్ద ఎత్తున సన్మాన సభను నిర్వహించేందుకు ఏర్పాట్లు**





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 2)

తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడు, వక్ఫ్ బోర్డు అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ఆత్మీయ సన్మాన సభను ఈనెల 5వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహిస్తున్నామని దీనిని విజయవంతం చేయాలని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పిలుపునిచ్చారు. నెల్లూరు నగరంలోని రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం అబ్దుల్ అజీజ్ ఆత్మీయ సన్మాన సభకు సంబంధించి టిడిపి ముఖ్య నేతలు, డివిజన్ ఇన్చార్జిలు, అధ్యక్షులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక బెజవాడ గోపాల్ రెడ్డి విగ్రహం దగ్గర నుంచి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం వరకు పెద్ద ఎత్తున ర్యాలీని నిర్వహిస్తున్నామని ఈ ర్యాలీలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సూచించారు. ప్రతి డివిజన్ నుంచి టిడిపి నేతలు కార్యకర్తలు అందరూ అబ్దుల్ అజీజ్ సన్మాన సభలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాజా నాయుడు, జన్నీ రమణయ్య పలువురు క్లస్టర్ ఇంచార్జిలు , పలువురు కార్పొరేటర్లు టిడిపి నేతలు పాల్గొన్నారు.

## మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌కు సంతాపం తెలిపిన హబీబ్ భాషా

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 2)

భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం తెలిపి ఆయన చిత్రపటానికి ఏపి రాష్ట్ర మైనార్టీ జనరల్ సెక్రటరీ సయ్యద్ హబీబ్ భాష పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కావేటి విజయనంద్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, జనవరి 2)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కావేటి విజయనంద్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం అధికార ప్రతినిధి నలగాటి మల్లికార్జున నాయుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు వరప్రసాద్ యాదవ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసి నూతన శుభాకాంక్షలు తెలిపారు.



# అధికారులందరూ పరస్పర సహకారంతో పనిచేయాలి







**జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 2)

ఈ 2025వ సంవత్సరంలో జిల్లా మరింత అభివృద్ధి సాధించేలా అధికారులందరూ సమన్వయంతో, పరస్పర సహకారంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. నూతన సంవత్సర ఆరంభాన్ని పురస్కరించుకొని వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ లోని పలు విభాగాల ఉద్యోగులు గురువారం ప్రకాశం భవనములో కలెక్టరును మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, డిఆర్ఓ బి చిన ఓబులేసు, ఒంగోలు ఆర్డీఓ కె లక్ష్మీప్రసన్న, కనిగిరి ఆర్డీఓ కేశవర్ధన్‌రెడ్డి, ఇతర అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, చీమకుర్తిలోని బధిరుల పాఠశాల విద్యార్థులు, పలు ఇతర పాఠశాలల విద్యార్థులు ఉన్నారు. అధికారులు తెచ్చిన కేకును కలెక్టర్ కట్ చేశారు. ఒంగోలు ఆర్డీవో, కలెక్టరు ఈ సందర్భంగా పరస్పరం కేకు తినిపించుకున్నారు. జాయింట్ కలెక్టర్‌ను కూడా ఆయన చాంబర్లో వివిధ శాఖల ఉన్నతాధికారులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# పేదల పాలిట ఆపద్బాంధవుడు చంద్రబాబునాయుడు



### కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వం
### రామాయపట్నం పోర్ట్‌కు ఇల్లు కోల్పోయిన గ్రామాలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ ద్వారా గృహ నిర్మాణాలకు మౌలిక వసతులకు భూమి పూజ
### 15 మంది బాధితులకు రూ.13,38,533 చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే ఇంటూరి
### నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు చెప్పిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు
### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 2)**

కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామాయపట్నం పోర్ట్ భూ నిర్వాసిత గ్రామాలైన కర్లపాలెం, సాలిపేట గ్రామాలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ కింద నూతన గృహ నిర్మాణములు,మౌలిక వసతుల కల్పనకు సంక్రాంతి పండుగ తరువాత రాష్ట్ర మంత్రి చేతులమీదుగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించబడునని తెలియజేశారు. కందుకూరు నియోజకవర్గం లో వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పేదలకు సీఎం సహాయ నిధి ద్వారా చెక్కులను బాధితులకు పంపిణీ చేయడం జరిగింది. గత వైసిపి ప్రభుత్వంలో పేదల ఆరోగ్య విషయంలో పూర్తిగా విస్మరించిందని, గత ప్రభుత్వంలో ప్రభుత్వాసుపత్రిలో వైద్య సేవలు కూడా అంతంతమాత్రంగా ఉండేవని విమర్శించారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ యువ నాయకులు నారా లోకేష్ పేదల వైద్యానికి అయ్యే ఖర్చులు అత్యధిక భాగాన్ని అందజేస్తున్నారని, ప్రభుత్వా సుపత్రిలో మెరుగైన వైద్యాన్ని అందించటమే కాకుండా అత్యవసర పరిస్థితుల్లో వైద్య ఖర్చులను సీఎంఆర్ఎఫ్ ద్వారా తిరిగి వారికి అందజేస్తున్నారని ఇంకా కొంతమందికి తక్షణ వైద్యం చేయించు కోవడానికి నిధులు లేని వారికి ఎల్ఓసి ద్వారా నిధులు సమకూరుస్తున్నామని తెలియజేశారు. వైద్య ఖర్చులకు అయ్యే వ్యయం పేదలకు భారం కాకూడదని కూటమి ప్రభుత్వ ఉద్దేశమని ఎమ్మెల్యే తెలిపారు.

**15 మంది లబ్ధిదారులకు రూ.13,38,533 సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ**

అందజేయడం జరిగింది. కందుకూరు నియోజకవర్గ పేదల ఆరోగ్య విషయంలో సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరు చేసిన నారా చంద్రబాబునాయుడుకి కందుకూరు నియోజకవర్గం ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ మా ఆరోగ్య విషయంలో ఇంత మొత్తంలో సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరు చేయుటకు కృషిచేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. రాళ్లపాడు ప్రాజెక్టు కుడి కాలువ గేటు మరమ్మత్తు పనులను పూర్తిచేసి ఆయకట్టు రైతులకు కాలువ ద్వారా నీరు ఇవ్వటం జరిగిందని తెలిపారు.. చివరి ఆయకట్టు వరకు నీరు అందించటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేసిందని ఎమ్మెల్యే గారు తెలియజేశారు. ఈ సందర్భంగా గేటు మరమ్మత్తులను పూర్తిచేసిన మెగా ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ కంపెనీ నిపుణుల బృందానికి రాళ్లపాడు ఆయకట్టు రైతుల తరపున ధన్యవాదములు తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలియజేసిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అభిమానులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, పార్టీ నాయకులు చిలకపాటి మధుబాబు, చదలవాడ కొండయ్య షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, కూనం నరేంద్ర, సవిడిపోయిన వెంకటకృష్ణ పాల్గొన్నారు.

## 5న విజయవాడలో హైందవ శంఖారావం సభకు కదలిరావాలి

### బిజెపి నేత చిలకా ప్రవీణ్ కుమార్
### మన దేవాలయాలు, మన హస్తాల్లోకి ధర్మ పరిరక్షణకు ముందడుగు



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 2)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దేవాలయాలపై రాజకీయ పెత్తందాల నుంచి విముక్తి పొందేందుకు, స్వయం ప్రతిపత్తి సాధన కోసం విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో జనవరి 5, 2025న విజయవాడ, కృష్ణాజిల్లా ,గన్నవరం మండలం, కేసరపల్లె వద్ద,హైందవ శంఖారావం పేరుతో భారీ బహిరంగ సభ జరగనుందనీ బీజేపీ జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్ అన్నారు. దేవాలయాల్లో రాజకీయ జోక్యాలు మితిమీరిపోతున్నాయని, హిందూ సమాజానికి దేవాలయాలను స్వయంగా నిర్వహించగల సామర్థ్యం ఉందని తెలిపారు. దేవాలయాలు రాజకీయ నిరుద్యోగుల కోసం కాక, హిందూ ధర్మ పరిరక్షణకు నిలయాలుగా ఉండాలని స్పష్టం చేశారు. ప్రస్తుత కాలంలో దేవాలయాల రక్షణ ఇబ్బందికరంగా మారిందని, హిందువుల అనైక్యత, ఉదాసీనత వల్ల కొందరు ఇతర మతాల వ్యక్తులు హిందుత్వం పై విషం కక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేవాలయాలపై ప్రభుత్వ ఆధిపత్యం వల్ల, అలాగే ఆలయాల్లో ఇతర మతాలకు చెందిన వ్యక్తులు పనిచేయడం వల్ల ఆలయాల గౌరవానికి నష్టం కలుగుతోందని తెలిపారు. లక్షలాది హిందువులు ఈ హైందవ శంఖారావం సభకు తరలి వచ్చి, హిందూ ధర్మ పరిరక్షణకు మద్దతు తెలపాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఘనంగా అయ్యప్పస్వాముల ఇరుముడి కార్యక్రమం

**(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 2)**

సియస్‌పురం మండలంలోని శీలంవారిపల్లి వాస్తవ్యులు హైదరాబాదులో వ్యాపారం నిమిత్తం ఉప్పుగూడలో ఉంటున్నా అయ్యప్ప స్వామి మాలధారులు మామిడాల అశోక్, ఇరుముడి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అశోక్ స్వామి, రాయలసీమ స్వామి, సుంకరి నారాయణస్వామి, బాబు స్వామి, ప్రతాప్ స్వామి, మద్దిశెట్టి హరి స్వామి తో పాటు పలువురు అయ్యప్ప స్వామి మాల ధరించిన స్వాములు ఇరుముడి కోసం గురు స్వామి పిడుగు సత్యనారాయణ స్వామి సలహాలతో అయ్యప్ప స్వామి దేవస్థానంలోని మండలంలో గల అయ్యప్పస్వామి భక్తులు నియమ , నిబంధనలతో ఉపవాసాలు ఉంటూ 41 రోజులు పాటు అయ్యప్ప స్వామి దీక్ష చేపట్టిన అయ్యప్ప స్వాములు ఇరుముడి కార్యక్రమాన్ని వైభవంగా గురు స్వాముల ఆధ్వర్యంలో నిర్వహించారు. 41 రోజులపాటు దీక్షలు చేసి ప్రతిరోజు పూజా కార్యక్రమం నిర్వహించిన అయ్యప్ప మాలధారణ స్వాములు ఉదయమే స్థానిక ఆలయానికి చేరుకొని స్వామియే శరణమయ్యప్ప అంటూ శరణు కోరుతూ భక్తి పరవశం నడుమ ఇరుముడి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గురుస్వాములు ఆధ్వర్యంలో అయ్యప్ప మాలదారులకు ఇరుముడులు కట్టారు.ఇరుముడి కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన



బంధువులు మిత్రులు ఆలయ ప్రాంగణం కోలాహాలముగా మారింది. ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు అయ్యప్ప స్వాముల ఆశీర్వాదం తీసుకున్నారు అనంతరం భక్తుల కోసం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు . స్థానిక దేవాలయం వద్ద నుండి బయలుదేరిన అయ్యప్ప స్వాములు భక్తులు బంధువులతో కలిసి డప్పు వాయిద్యాలతో భజనలతో మేళ , తాళాలతో భారీ ఎత్తున ఊరోగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు . అనంతరం అయ్యప్ప మాలాదారణ స్వాములను వాహనాలలో శబరిమలకు మొక్కులు తీర్చుకొని దీక్షను విరమించుటకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి మాలధారణ స్వాములు బంధు మిత్రులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులో 9 అర్జీలు



**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జనవరి 2)**

మండలంలోని దాసల్లపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మొత్తం 9 అర్జీలు వచ్చాయి. ఆన్‌లైన్‌కు 5, జాయింట్ ఎల్‌పీఎం విభజనకు 4 వెరసి 9 అర్జీలు వచ్చాయి. గ్రామ సభకు తహసీల్దార్ దిలీప్ కుమార్, మండల సర్వేయర్ కాకర్ల రమణయ్య, గ్రామ రెవిన్యూ అధికారి పరశురాం, గ్రామ సర్వే అధికారి అజిష్, దేవాదాయ శాఖ ఈవో శంకర్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, గాయం రామిరెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య, గట్ల కృష్ణారెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆదర్శవంతంగా పాఠశాల మేనేజ్మెంట్ కమిటీలు పనిచేయాలి

### మండల విద్యా శాఖాధికారులు





**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, జనవరి 2)**

మండలంలోని ఎంపిడిఓ కార్యాలయంలో జరిగిన పాఠశాల మేనేజ్మెంట్ కమిటీలు శిక్షణా తరగతులు యంఇఓ మల్లు నాయక్ ఆధ్వర్యంలో యంఇఓ ఆంజనేయలు పర్యవేక్షణలో నిర్వహించటం జరిగింది. పాఠశాల మేనేజ్మెంట్ కమిటీలు ఎప్పటికప్పుడు పాఠశాల సమస్యలు, పాఠశాలల పనితీరు పర్యవేక్షించాలనీ, విద్యార్థుల బంగారు బాటకు తల్లిదండ్రుల కృషి చాలా అవసరమని ఆంజనేయులు తెలిపారు. పాఠశాల యాజమాన్య కమిటీలు ఆదర్శవంతంగా పనిచేస్తే ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ అవసరం వుండదనీ మండలంలో దాదాపుగా అన్ని పాఠశాలలు ఇప్పటికే చక్కగా పనిచేస్తున్నాయనీ ఎస్ఎంసీలు స్నేహపూర్వక వాతావరణం పాఠశాలల బలోపేతానికి దోహదం చేస్తుందన్నారు. విద్యా హక్కు చట్టం, పాఠశాల కమిటీ విధులు, విద్యా ప్రణాళికలు, అంచనాలు సిద్ధం చేయడం, వంటి కార్యక్రమాలపై అవగాహనకి ఈ శిక్షణ ఉపయోగపడుతుందని తెలిపారు. యంఇఓ మల్లూనాయక్ మాట్లాడుతూ పాఠశాలలో అమలవతున్న పథకాలు, మౌలిక వసతుల పై తల్లిదండ్రుల కమిటీకీ అవగాహన ఉండాలని, వాటిని అర్థం చేసుకుని స్నేహపూర్వక వాతావరణంలో పర్యవేక్షణ జరిపి మంచి మార్గనిర్దేశం చేయాలన్నారు. విద్యార్థులలో గైర్హాజరు తగ్గించుటకు తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు సహకరించాలని తెలియచేశారు.డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు, విద్యార్థి కిట్లు, పరిశుభ్రత కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు తల్లిదండ్రులకమిటీలు పర్యవేక్షణ చేయాల్సి వుంటుందనితెలిపారు. శిక్షణా కార్యక్రమంలో యస్ కె జిలానీ భాషా డివిఆర్ నాగరాజు, భాను ప్రకాష్, ఖలీల్, చిన్న హుస్సేన్ వలీ చక్కగా , ప్రధానోపాధ్యాయులు, యస్ యం సి ఛైర్మన్లకు చక్కగా అవగాహన కల్పించారని యంఇఓలు అభినందించారు. హాజరైన వారికి టీ , స్నాక్స్ , నోట్ బుక్, పెన్ను లతో పాటు మధ్యాహ్న భోజన వసతి కల్పించటం జరిగింది. ఈ కార్యక్రమానంతరం ఆర్‌పి ఎస్‌కే జిలానీభాషా ఫీడ్ బ్యాక్ తీసుకుని సందేహాల నివృత్తి చేయటం జరిగింది. ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించే లోపు ప్రతి పాఠశాలలో యస్ఎంసీ సమావేశాలు నిర్వహించాలని తెలిపారు.

## వ్యక్తిని గాయపరచిన కేసులో ఆరు నెలలు జైలు శిక్ష రూ.500 జరిమానా

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జనవరి 2)**

2017వ సంవత్సరం ఆగస్టు నెల 29 వ తేదిన రాత్రి 8 గంటల సమయంలో పామూరు పట్టణంలో గణేష్ నిమజ్జనం సందర్భంగా ఊరేగింపు జరుగుతుండగా ఆకుల మోహనరావు మరి కొంతమంది ఊరేగింపు చూసుకుంటూ ముందుకు పోవుచున్న సమయంలో కటకం రవి అనే వ్యక్తి వంకాయ బాంబును కాల్చుగా ఆ నిప్పురవ్వలు వచ్చి అక్కడ ఉన్న వారిపై పడగా అతనికి జాగ్రత్తగా కాల్చుకోమని మోహన్ రావు తదితరులు చెప్పినారు. ఊరేగింపు ముగించుకొని మోహనరావు మరియు మిగిలిన వారు తిరిగి గవర్నమెంట్ కాలేజీ వద్దకు రాగానే కటకం రవి అనే వ్యక్తి ఆకుల మోహనరావు అనే వ్యక్తి ముఖముపై గట్టిగా కొట్టగా మోహనరావు పక్కనే ఉన్న టెలిఫోన్ స్తంభం పై పడి గాయపడినాడు. అతని ఫిర్యాదు మేరకు పామూరు పోలీస్ స్టేషన్ నందు 99/2017గా కేసు నమోదు చేసినారు. ఆ కేసు విచారణకు రాగా కనిగిరి జుడిషియల్ మేజిస్ట్రేట్ అఫ్ ఫస్ట్ క్లాస్ న్యాయమూర్తి కె.భరత్ చంద్ర కేసు రుజువైనందున ముద్దాయి కటకం రవికి ఆరు నెలల జైలు శిక్ష , ఐదు వందల రూపాయలు జరిమానా విధుస్తూ గురువారం తీర్పు చెప్పారు.

## కనిగిరి ప్రభుత్వ హాస్పిటల్ అభివృద్ధికి హుండీ ద్వారా రూ.3,28,773









**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జనవరి 2)**

కనిగిరిలో నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి చేపట్టిన వినూత్న కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. పూల బొకేలు, షాల్స్, దండలు లేకుండా ఆ నగదు ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి సహకరించాలని హుండీ ఏర్పాటు చేశారు. శుభాకాంక్షలు తెలియజేసేందుకు వచ్చిన వారు ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి ఏర్పాటు చేసిన హుండీ లెక్కింపు గురువారం చేశారు. ఆ హుండీ ద్వారా రూ.3,28,773లు విరాళాన్ని ప్రజలు, కూటమి శ్రేణులు, అధికారులు, అభిమానులు హాస్పిటల్ అభివృద్ధికి సహకరించారు. సహకరించిన ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## యువకుడికి ఆర్థిక సాయమందించిన మానవత స్వచ్ఛంద సేవా సంస్థ

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 2)**

పొదిలిలో అనారోగ్యంతో బాధపడుతున్న మణికంఠ అనే యువకుడిని ఆదుకున్న మానవత కీర్తిశేషులు వందవాసి కోటయ్య సతీమణి అనంతలక్ష్మి సంవత్సరీకం సందర్భంగా ఆమె సోదరుడు వాగిచర్ల వెంకటేశ్వర్లు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ తరపున మణికంఠకు రూ.5000 ఆర్థిక సహాయం అందించారు. పొదిలిలోని పిఎన్ఆర్ కాలనీలో నివసించే మణికంఠ అనే నిరుపేద యువకుడు ఆకస్మాత్తుగా తన రెండు కాళ్ళు చచ్చుబడి నడవలేని స్థితిలో కడు పేదరికాన్ని అనుభవిస్తున్న తరుణంలో మానవత జిల్లా కార్యదర్శి కే యల్లమందారెడ్డి ద్వారా విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి ఆసుపత్రి ఖర్చుల నిమ్మితం ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో వాగిచర్ల వెంకటేశ్వర్లు, కే యల్లమందారెడ్డి, యక్కలి శేషగిరి, కంకణాల రమేష్, అతని సోదరులు, మామిడి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.





## గల్లీ బాయ్స్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 2)
ఒంగోలు సిఎస్ఆర్ శర్మ కాలేజీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన గల్లి బాయ్స్ క్రికెట్ టోర్నమెంట్‌ను టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు ప్రారంభించారు. కొద్ది సేపు బ్యాటింగ్ చేసి క్రికెట్ అభిమానులను ఉత్సాహ పరిచారు. అనంతరం దామచర్ల మీడియాతో మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా పది రోజుల పాటు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న గల్లి బాయ్స్ టీం ను అభినందించారు. నాలుగు జిల్లాల నుండి 50 జట్లు పాల్గొంటున్నట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో క్రికెట్ ఆడాలన్నారు. గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తిని చాటాలని దామచర్ల సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ హర్షిణి విద్యా సంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్, బండారు మదన్, టోర్నమెంట్ నిర్వాహకులు కోట రాంబాబు, నత్తల కనకరావు, భరత్, అజయ్, వినోద్, సందీప్ రెడ్డి, నిఖిల్, చందు, భాస్కర్ రెడ్డి, మోహన్ సాయి, అంకబాబు తదితరులు పాల్గొన్నారు.

## శనగ, కంది, మిరప పొలాలు పరిశీలించిన ఏఓ దేవిరెడ్డి శ్రీనివాసులు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జనవరి 2)
గురువారం మండలంలోని జమ్మనపల్లి, కొత్తపల్లి గ్రామాల యందు మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జమ్మనపల్లి, కొత్తపల్లి గ్రామాల యందు శనగ, కంది, మిరప పొలాలను రైతులతో కలిసి ఆయన పరిశీలించారు. శనగ, మిరప, కంది పంటల యందు ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా చేపట్టవలసిన సస్యరక్షణ చర్యల గురించి వివరించారు. అనంతరం జమ్మనపల్లి, కొత్తపల్లి గ్రామాల యందు గ్రామాల సభలు నిర్వహించారు. ఈ గ్రామసభలో రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రబీ 2024-25 సీజన్ కు సంబంధించి రైతులు సాగు చేసిన ప్రతీ పంటను, రైతుసేవాకేంద్రం లోని సిబ్బందిని సంప్రదించి పంట నమోదు చేపించుకోవాలని తెలిపారు. పంట నమోదు వివరాలను సరిచూసుకొని ఈకెవైసి వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మనపల్లి, కొత్తపల్లి రైతు సేవా కేంద్రం సిబ్బంది సంధ్యా మరియు ఆ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## బుర్రి కాటమయ్యను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అన్నా



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జనవరి 2)
ఒంగోలు కిమ్స్ హాస్పటల్ నందు మార్కాపురం పట్టణానికి చెందిన 14వ వార్డ్ కౌన్సిలర్ బుర్రి ఎల్లమ్మ భర్త కాటమయ్య, బుధవారం తీవ్ర అనారోగ్యానికి గురై కిమ్స్ హాస్పటల్ నందు ఐసియూలో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు పరామర్శించి డాక్టర్‌లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

## నాణ్యత పాటిస్తూ త్వరితగతంగా గ్రంథాలయ భవన నిర్మాణం పూర్తిచేయాలి

### మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జనవరి 2)
జిల్లా పరిషత్ బాలికల పాఠశాల కనిగిరి నందు రూ 23.5 లక్షలతో గ్రంథాలయం పియం నిధులతో గత నెలలో మంజూరైన విషయం విదితమే. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహరెడ్డి పాఠశాల నందు భవన నిర్మాణంకు స్థలం గుర్తించి నిర్మాణాన్ని ప్రారంభించే విధంగా స్థలం ఎంపిక చేశారు. ఆయన ఆదేశాలతో నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. గతంలో ఈ పాఠశాలకు నాడు నేడు కింద రూ 65 లక్షలు భవన నిర్మాణాలకు మంజూరూ ఐనా స్థలము ఎంపిక కాకపోవడంతో నిధులు వెనుకకు పోయాయి. సుమారు 700 మంది విద్యార్థినిలు ఉన్న ఈ పాఠశాలకు గ్రంథాలయం ఆవశ్యకతను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం గ్రంథాల యం అవసరం. ఈ పాఠశాలకు ఎంతో ఉందని గుర్తించి వెంటనే నిర్మాణాలను పూర్తి చేయవలసిందిగా పాఠశాల యాజమాన్య కమిటీకి సూచించారు. ఇందులో భాగంగా పనులు చురుకుగా మొదలయ్యాయి. రెండు నెలల కాలంలో నిర్మాణం పూర్తి అయ్యేలా నిర్మాణం జరుగుతుంది. ఈరోజు జరిగే నిర్మాణాలను మున్సిపల్ చైర్మన్ పరిశీలించి నాణ్యత లోపం లేకుండా మరియు త్వరగతంగా పనులు పూర్తి చేయాలని ఈ విద్యా సంవత్సరంలో పూర్తి చేయగలిగితే మరల వచ్చే విద్యా సంవత్సరంలో మరలా అదే పథకం కింద నిధులు వచ్చే అవకాశాన్ని ఉపయోగించుకునే విధంగా పనులు పూర్తి చేయాలని సూచించారు. చైర్మన్‌తో పాటు ప్రధానోపాధ్యాయురాలు కె విజయలక్ష్మి, డాక్టర్ పెరుగు మురళీకృష్ణ, జెవిజె గయాజ్ భాషా, తదితరులు పాల్గొన్నారు.




## పురస్కార గ్రహీతలకు ఘన సత్కారం

### 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 2)
జయవాడలో భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు సందర్భంగా విజయవాడలోని హెూటల్ లెమన్ ట్రీ ప్రీమియర్ నందు శుక్రవారం ఉదయం 10 గంటలకు మహిళ ఉపాధ్యాయులకు పురస్కార గ్రహీతలకు వారి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర చరిత్రలో గతంలో ఎవరు చేయని విధంగా సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయురాలు సన్మానం చేయటం గొప్ప పరిణామం అని అన్నారు. చదువుల తల్లి సరస్వతి బాయ్ పూలే ఎంతోమందికి ఆదర్శవంతంగా నిలిచారని అలాంటి మహాతల్లిని గుర్తు చేసుకుంటూ మహిళా ఉపాధ్యాయురాలకు ఘనంగా సన్మానించడం భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షులు రామచంద్ర యాదవ్‌కు ఆ గౌరవం దక్కుతుందని శ్రీనివాసులు అన్నారు. మిగతా అన్ని రాజకీయ పార్టీలు కూడా సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ మహిళ ఉపాధ్యాయ సన్మాన కార్యక్రమానికి హాజరుకావాలని శ్రీనివాసులు తెలిపారు.

## ఇసుక పాలసీని పారదర్శకంగా అమలు చేయాలి

### - ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల - కొప్పోలు రోడ్డులో ఇసుక డిపో ఏర్పాటు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 2)
ఒంగోలు కొప్పోలు రోడ్డులోని నూతన బైపాస్ వద్ద ఏర్పాటు చేసిన ఒంగోలు ఇసుక డిపోను టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు ప్రారంభించారు. ఫ్యూచర్ ట్రాన్స్‌కు చెందిన కంపెనీ వేలం పాట ద్వారా ఇసుక డిపోను దక్కించుకుంది. ఇందుకు సంబంధించి నిర్వాహకులు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఇసుక రీచ్‌లు ఉన్న నియోజకవర్గాలు, ప్రాంతాల్లో ఉచితంగా ఇసుక ఇస్తున్నట్లు తెలిపారు. ఒంగోలులో ఇసుక రీచ్ లేకపోవడంతో టెండర్ ద్వారా ఫ్యూచర్ ట్రాన్స్ ఇక్కడ డిపో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నెల్లూరులోని పెన్నా నది రీచ్ ను ఒంగోలు ఇసుక డిపోకు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఇసుక పాలసీని పారదర్శకంగా అమలు చేయాలని దామచర్ల జనార్ధన్ రావు నిర్వాహకులకు సూచించారు. మైనింగ్ శాఖ అధికారి రాజశేఖర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పిన విధంగా ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఇసుక రీచ్‌ల వద్ద నుంచి ఉచిత ఇసుక పొందవచ్చని, అయితే వాటికి సంబంధించిన లోడింగ్, అన్ లోడింగ్, మెయింటేనేన్స్ కింద కింద స్వల్పంగా చార్జీలు వసూలు చేస్తున్నట్లు వివరించారు. టన్నుకు 920 రూపాయలు చొప్పున వసూలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్, ఒంగోలు నగర పాలక సంస్థ కమిషనర్ కె. వెంకటేశ్వరరావు, ప్రాంతీయ రవాణాశాఖ అధికారి సుశీల, తెలుగుదేశం నాయకులు బండారు మదన్, మాజీ మున్సిపల్ కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.








## టిడిపి శాశ్వత సభ్యత్వం తీసుకున్న మాజీ సర్పంచ్ పల్నాటి మస్తాన్ నాయుడు





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 2)
నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ తరఫున శాశ్వత సభ్యత్వం తీసుకునే వారి సంఖ్య పెరుగుతోంది. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి బాటలోనే పలువురు పయనిస్తున్నారు. అందులో భాగంగా అంబాపురం నీటి సంఘం అధ్యక్షులు, మాజీ సర్పంచ్ పల్నాటి మస్తాన్ నాయుడు తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు.

## పేకాట శిబిరం పై దాడి



(షణ్ముఖ వెలుగు, నాగులుప్పలపాడు, జనవరి 2)
నాగులుప్పలపాడు మండల పరిధిలోని పోతవరం గ్రామంలో రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై నాగులుప్పలపాడు ఎస్ఐ శ్రీకాంత్ తన సిబ్బందితో కలిసి ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీకాంత్ మాట్లాడుతూ పక్కా సమాచారంతో తన సిబ్బందితో దాడులు నిర్వహించి, చాకచక్యంగా ఐదుగురు జూదరులను అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. జూదరుల వద్ద నుండి రూ. 2,160 నగదును స్వాధీన పరుచున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. ఈ దాడులలో ఎస్సైతో పాటు కానిస్టేబుల్ తిరుపతిరెడ్డి, హెూంగార్డు శివ, తదితరులు పాల్గొన్నారు.

## కదిరి, మాజీ మంత్రి రామంద్రయ్యను పరామర్శించిన ఎమ్మెల్సీ బొత్స

(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 2)
కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు పెద్ద అల్లుడు, రామచంద్రయ్య కుమారుడు చెన్నంశెట్టి విష్ణుస్వరూప్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. గురువారం మాజీ విద్యాశాఖ మంత్రి, వైసీపి శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ కడపలోని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సి రామచంద్రయ్య నివాస గృహానికి వెళ్లారు. సి రామచంద్రయ్య, కదిరి బాబురావులను పరామర్శించారు. ఇలాంటి సమయంలో కుటుంబ సభ్యులు అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని ఇరువురిని ఓదార్చారు. విష్ణు స్వరూప్ అకాల మరణం పట్ల సంతాపం తెలిపారు.



## ఆర్టీసీ కండక్టర్ నిజాయితీ

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జనవరి 2)
కనిగిరి ఆర్టీసీ డిపో కండక్టర్ ఎం మహేశ్వరి ఓ ప్రయాణికురాలు పోగొట్టుకున్న నగదు ఉన్న పర్సు తిరిగి డిపో మేనేజర్ సమక్షంలో అందజేసి అందరి నుంచి ప్రశంసలు అందుకున్నారు. కనిగిరి డిపోకు చెందిన పామూరు సర్వీస్ బస్సులో గురువారం పామూరు నుండి కనిగిరికి ప్రయాణించిన ఒక ప్రయాణికురాలు బస్సులో పర్సు మరచిపోయి దిగిపోయింది. ప్రయాణికులందరు దిగిపోయిన తర్వాత బస్సులోని సీటులో పర్సును ఉండటాన్ని గమనించిన కండక్టర్ ఆ పర్సును తీసుకొని బస్టాండ్‌లో సమాచార కేంద్రంలో ఉన్న కంట్రోలర్‌కు అందజేశారు. బస్సులో పర్సును పోగొట్టుకున్నాను అని గమనించిన ప్రయాణికురాలు బస్టాండ్‌కి వచ్చి విచారించగా కండక్టర్ కంట్రోలర్ వద్ద ఉన్నది అని చెప్పగా అది నా పర్సు అని ప్రయాణికురాలు చెప్పడం జరిగింది. వెంటనే కంట్రోలర్ డిపో మేనేజర్‌కు, భద్రత విభాగం వారికి తెలియజేయడం జరిగింది. వెంటనే వారు వచ్చి ఆమె ప్రయాణించిన టిక్కెట్ ను పరిశీలించి విచారించి పర్సులో పోగొట్టుకున్న 9500 రూపాయలు ఆమెకు అందజేశారు. డిపో మేనేజర్ ఎస్.డి సయానా బేగం, ఆర్టీసీ హెడ్ కానిస్టేబుల్ ఎస్. కొండయ్య ఇతర అధికారులు తోటి సిబ్బంది కండక్టర్ నిజాయితీని ప్రత్యేకంగా ప్రశంసించారు. పోగొట్టుకున్న పర్సును నిజాయితీగా తిరిగి ఇచ్చినందుకు ఆర్టీసీ అధికారులకు సిబ్బందికి ప్రయాణికురాలు కృతజ్ఞతలు తెలియజేశారు.





## దివి శివరాం పై అభిమానం చాటుకున్న టీడీపీ నేతలు

### దివి శివరాం ఇంటికి భారీగా చేరుకున్న అభిమానులు

### ప్రత్యక్షంగా, పరోక్షంగా శుభాకాంక్షలు తెలిపిన మిత్రులందరికీ కృతజ్ఞతలు

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 2)
నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం కందుకూరు నియోజకవర్గం పరిధిలోని నలుమూలల గ్రామాల నుండి కందుకూరు మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం ఇంటికి వచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులకు, మహిళలకు, కార్యకర్తలకు, దివి కుటుంబం అభిమానులకు ప్రతిఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలతో పాటు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 సంవత్సరంలో ప్రతి ఒక్కరు కూడా వారు చేసుకునే పనిలో అభివృద్ధి చెందాలని, సుఖ సంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

# సకల సదుపాయాలతో పేదల సొంత ఇంటి కల నెరవేర్చడమే లక్ష్యం

## ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్, మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ లక్ష్యం లక్ష్యాన్ని సాకారం చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న కమిషనర్ సూర్య తేజ అభినందనీయులు

### జనసేన నాయకులు గునుకుల కిషోర్







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 2)

టిడ్కో ఇళ్ల సముదాయం వద్ద రిపీటెడ్‌గా క్రిమినల్ యాక్టివిటీ చేస్తున్న వారి వివరాలు అందించండి ఎస్పీ తో,టిడ్కో చైర్మన్ అజయ్‌తో చర్చించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జనసేన నాయకులు గునుకుల కిషోర్ తెలిపారు. టిడ్కో హౌసెస్ లో సత్వరమే చేరే వారికి అవసరమైన సౌకర్యాలు అన్ని కనిపించండి అధికారులకు సూచించారు మునిసిపల్ కమిషనర్ సూర్యతేజ. టిడ్కో ఇళ్ల వద్ద ఏ సమస్య ఉన్న జనసేన పార్టీ కార్యాలయాన్ని కానీ దగ్గరలో ఉన్న జనసైనికులు గాని సంప్రదించాలని జనసేన నాయకులు నూనె మల్లికార్జున యాదవ్ తెలిపారు. పేదలపై కక్ష కట్టి వారి సొంతింటి కలలను తుంగలో తొక్కిన వైసీపీ చర్యలను సరిదిద్దుతూ ఏపి టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్,మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ,కమిషనర్ సూయ్య తేజ, ఇతర అధికారుల చొరవతో పేదలు ఇంట్లో చేర్పించే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి నిధులు కేటాయించుకొని ప్రతి ఇంటికి కూడా అవసరమైన మౌలిక వసతులు ఏర్పాటు చేయడమే కాక వారి రక్షణ కూడా చర్యలు తీసుకుంటున్నారు. అధికారికంగా సచివాలయం ఏర్పాటు చేసే వరకు ఏపీ టిడ్కో ఇళ్ల దగ్గర కార్యాలయం ఏర్పాటు చేసి అధికారులు అందుబాటులో ఉండేలా ప్రారంభించనున్నారు. అసాంఘిక కార్యక్రమాలు అరికట్టేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడమే గాక అక్కడక్కడా నిఘా కెమెరాలు ఉన్నాయని బోర్డులతోపాటు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి వారికి రక్షణ కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కరెంటు కనెక్షన్ మీటర్ బిగించకుండా గృహస్థలకు బిల్లు చెల్లించమని ఒత్తిడి తీసుకురావడం వంటి అనేక సమస్యలను తెలుసుకుని ఏపి టిడ్కో చైర్మన్ వేములు పాటి అజయ్ దృష్టికి తెచ్చి పరిష్కరిస్తామని జనసేన నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా నాయకులు నూనె మల్లికార్జున యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుందర రామిరెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, గుర్రం కిషోర్, పవన్ యాదవ్, బాలు, పవన్, హజరత్, యాసిన్, అకిబ్, ఆబీద్, ఫిరోజ్, హుజైఫాతో పాటు తదితర జనసేన నాయకులు పాల్గొన్నారు.

# క్రికెట్ విజేతలకు బహుమతులు అందజేత





(షణ్ముఖ వెలుగు, పీసీపల్లి, జనవరి 2)

పీసీపల్లిలోని క్రిస్టమస్ సందర్భంగా నిర్వహించచన క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా పూర్తయ్యింది. ఇందుకు బహుమతులు అందించడానికి మొదటి బహుమతి దాత మాదసు రమేష్ బాబు, జనసేనా సెంట్రల్ ఆంధ్ర కమిటీ సభ్యులు,రెండవ బహుమతి దాత వనజ మిల్క్ లైన్ క్రిష్ణా రెడ్డి,మూడవ బహుమతి దాతలు వైఏడీ ఫ్రెండ్స్, విజేతలుగా, కనిగిరి, వి యన్ వారియర్స్ విజయ నగర కాలని, శంఖవరం వాళ్ళు నిలిచారు. ఈ కార్యక్రమంలో సత్తిరెడ్డి, బ్రహ్మయ్య, రాజేష్, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపిన నలగాటి



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, జనవరి 2)

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం అధికార ప్రతినిధి నల్లగాటి మల్లికార్జున నాయుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు వరప్రసాద్ యాదవ్ ముఖ్యమంత్రికి కలిసి నూతన శుభాకాంక్షలు తెలియజేశారు.

# వేగం కన్నా ప్రాణం మిన్న

## హెల్మెట్ ధరించు ఆసుపత్రి పాలు కాకుండా ఉండు

### పట్టణ సిఐ అహ్మద్ జానీ



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 2)

బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డ్యూడి ఆదేశాల మేరకు బాపట్ల పట్టణం స్థానిక పాతబస్టాండులో వాహనదారులకు హెల్మెట్ పై అవగాహన కల్పిస్తున్న పట్టణ సీఐ అహ్మద్ జానీ మాట్లాడుతూ వాహనదారులు తమ వాహనాన్ని బయటకు తీసుకొచ్చేటప్పుడు తమ బండి వెంట తప్పనిసరిగా హెల్మెట్ తెచ్చుకోవాలని, వేగం కన్నా ప్రాణం మిన్న అని, హెల్మెట్ ధరించి ఆసుపత్రిపాలకు కాకుండా ఉండాలని, మీ ద్వారా మరొకరు ఇబ్బంది పడకుండా ఉండాలని, పట్టణ పరిధిలో హెల్మెట్లు వాడిన వాడకపోయినా ఊరు దాటేటప్పుడు కంపల్సరిగా హెల్మెట్లు పెట్టుకోవాలని, మీకోసం మీ కుటుంబం ఎదురుచూస్తుందని సిఐ అహ్మద్ జానీ వాహనదారులకు అవగాహన కల్పించారు.అలాగే ఆటో వారికి కూడా మీరు తెల్లవారుజామున ఆటో తీసుకొని ప్రయాణం చేయాల్సి వస్తే ఇప్పుడు వాతావరణం దట్టమైన పొగ మంచుతో ఉండడం వలన ఎదురు వచ్చే వాహనాలు సరిగా కనపడకపోవడం,యాక్సిడెంట్లకు దారి తీయడం జరుగుతుందని, మీ ఆటోకి ఉన్న సైడ్ లైట్లు అన్ని వేసుకొని రావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ కానిస్టేబుల్ విక్టర్, మాణిక్యాలరావు పాల్గొన్నారు.

# పాఠశాల యాజమాన్య కమిటీలకు శిక్షణ కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 2)

స్థానిక వాసవి విద్యా సంస్థల ప్రాంగణంలో గురువారం పాఠశాల యాజమాన్య కమిటీలకు, ప్రధానోపాధ్యాయులకు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న డివైఈఓ.శామ్యూల్ జాన్ మాట్లాడుతూ,పాఠశాల యాజమాన్య కమిటీల విధులను,బాధ్యతలను గుర్తుచేశారు. ప్రధానోపాధ్యాయులు,పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యుల సమన్వయంతో పాఠశాలల సమగ్ర అభివృద్ధిని సాధించేందుకు ఈ శిక్షణ ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. రిసోర్స్ పర్సన్, పి.ఎన్ కాల్వ జడ్పి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. శామ్యూల్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా విధులను, విద్యాహక్కు చట్టాలను, విస్తృత సమావేశాల ఆవశ్యకతను వివరిస్తూ అందరికీ అవగాహన కలిగించారు.యాజమాన్య కమిటీల భాగస్వామ్యం,అంచనాలు,అభివృద్ధి ప్రణాళికల గురించి తెలుపుతూ పాఠశాలల సమగ్ర స్వరూపాన్ని సభ్యులకు వివరించారు.మండల విద్యాశాఖాధికారులు బి. మాల్యాద్రి, టి. శ్రీనివాసులు మాట్లాడుతూ బడి మనదే, బాధ్యత మనదేనంటూ, యాజమాన్య కమిటీలు,ఉపాధ్యాయులు సమిష్టి కృషితో పాఠశాల ప్రగతికి సోపానాలు వేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్పీలు లంకా నరసింహారావు, పి త్రివిక్రమరావు, మండల సమన్వయకర్త చిన్ని, పద్మావతీదేవి, సిఆర్పీలు, ఎంఈవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.






# పోలీసు కానిస్టేబుల్ నియామక దేహ ధారుడ్య పరీక్షలు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పకడ్బందీగా

## జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 2)

పోలీసు నియామక పక్రియలో భాగంగా ఉమ్మడి ప్రకాశం జిల్లాకు సంబంధించి కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్ధులకు ఒంగోలు జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించారు. ఈ నెల 2వ తేదీన నిర్వహించిన పరీక్షలలో 600 మంది అభ్యర్దులకు గాను 247 మంది అభ్యర్దులు బయోమెట్రిక్‌కు హాజరయ్యారు. వీరికి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తర్వాత ఎత్తు, చాతి వంటి ఫిజికల్ మెజర్మెంట్ టెస్టులు నిర్వహించారు. అనంతరం ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ లు 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. గ్రౌండ్ లో సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలు ఇప్పిస్తామని ఆశ కల్పించే దళారీలు మాటలు నమ్మవద్దన్నారు. 247 అభ్యర్ధులు గురువారం హాజరై పాల్గొనగా, 188 మెయిన్స్‌కు అర్హత సాధించగా వివిధ పరీక్షలలో 59 మంది డిస్ క్వాలిఫై అయ్యారు.








# ఎమ్మెల్యే ఇంటూరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

## టీడీపీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 2)

నూతన సంవత్సరం సందర్భంగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును బడేవారిపాలెంలోని క్యాంపు కార్యాలయం నందు మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సరం సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ కట్ చేయించి, శాలువాతో సత్కరించిన అనంతరం పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, కందుకూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గోచిపాతల ప్రసాద్, కార్యనిర్వాహక కార్యదర్శి గౌడపేరు ప్రసాద్‌రావు, కార్యదర్శులు దువ్వూరి రమేష్ చంద్ర, కసుకుర్తి నవరత్నం, ఉలవపాడు మండలం తెలుగుయువత కార్యనిర్వహక కార్యదర్శి గడ్డం నవీన్ , భీమవరం రేషన్ షాపు డీలర్ ఆలూరి ఆనంద్, దూబగుంట గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు తలారి రఘువంశీ , భీమవరం గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఆలూరి రాజశేఖర్, ఆలూరి ఆశీర్వాదం, ఆలూరి ఇశ్రాయేలు, తదితరులు ఉన్నారు.



# రెవిన్యూ సదస్సుల ద్వారా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం

## కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ

(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 2)

గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల ద్వారా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేసుకోవచ్చునని కనిగిరి వ్యవసాయ మార్కెట్ పేర్కొన్నారు. గురువారం ఉదయం పామూరు మండలం, దూబగుంట్ల గ్రామ పంచాయతీలో నిర్వహించిన రెవిన్యూ సదస్సులో పాల్గొన్న కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ శ్రీనివాసులు గారు మాట్లాడుతూ రైతాంగ సమస్యలను పరిష్కారం చేసే దిశగా ఎన్డీయే ప్రభుత్వం అడుగులు వేస్తుందని, గ్రామాల్లో రైతులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగవలసిన అవసరం లేకుండా ప్రజల వద్దకే అధికార యంత్రాంగం వచ్చి, వారి సమస్యలను పరిష్కారం చేస్తుందన్నారు. పాస్ బుక్ లో పేరు మార్పులు, ఆన్ లైన్ సమస్యలు, రహదారి సమస్యలు, వంటి సమస్యలను రెవిన్యూ సదస్సులో పరిష్కారం చేసుకోవచ్చునన్నారు. అనంతరం ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించి వాటిని పరిష్కారం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ బివి రమణ , స్థానిక నాయకులు అధికార సిబ్బంది, ప్రజలు పాల్గోన్నారు.





# పాఠశాల యాజమాన్య కమిటీలకు శిక్షణ

(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, జనవరి 2)

మండలంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు మండల విద్యాశాఖాధికారి ఆధ్వర్యంలో మండలంలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల యాజమాన్య కమిటీలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఆవుల శ్రీనివాసరావు మాట్లాడుతూ పాఠశాలల యాజమాన్య కమిటీలు పాఠశాలల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, ప్రజల భాగస్వామ్యంతో పాఠశాలల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం అని అందుకొరకే పాఠశాల యాజమాన్యకమిటీలను బలోపేతం చేయడానికి ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. రిసోర్స్ పర్సన్ అర్రిబోయిన రాంబాబు మాట్లాడుతూ జిల్లా స్థాయి శిక్షణ ముగించుకొని మండల స్థాయిలో ఈ రోజు కమిటీల ఎన్నిక, విధులు, భాద్యతలు, అభివృద్ధి ప్రణాళికలు, ప్రజల భాగస్వామ్యం, మౌలిక వసతులు,డొక్కా సీతమ్మ మద్యాహ్న భోజనం, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కిట్, విద్యాంజలి వంటి ప్రభుత్వం అమలుజేస్తున్న అనేక సంక్షేమ కార్యక్రమాలు గురించి ఈ శిక్షణలో తెలియజేసామన్నారు. 4వ తేదీ శనివారం పాఠశాల స్థాయిలో కమిటీ సభ్యులు అందరికి శిక్షణ పూర్తవుతుందని తెలియజేసారు.శిక్షణలో మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కమిటీల చైర్మన్లు, స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్స్ ప్రసాద్, పద్మజ,సి. ఆర్. పి లు వంశీ, ప్రమీల, లలిత , రిసోర్స్ పర్సన్స్ అంబటి బ్రహ్మయ్య, రమణారెడ్డి పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com